



# వార్తాప్రభ



RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 248 | ది. 10-12-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 248 | Date : 10-12-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## రెవెన్యూ సేవలు మరింత సులభతరం

**● రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాల ఆటో మ్యుటేషన్ ● 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలి ● రెవెన్యూ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం**



**అమరావతి,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో రెవెన్యూ సేవలు మరింత సులభతరం కావాలని, చిక్కుముడులు లేకుండా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకాలు సహా అన్నింటా రియల్ టైమ్‌లో ఆటో మ్యుటేషన్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆటోమ్యూటేషన్ జరిగేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని స్పష్టం చేశారు. దీనిపై ప్రతీనెలా సమీక్షిస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు. సచివాలయంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. పీజీఆర్ఎస్‌లో మ్యుటేషన్, పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించి 1,97,915 ఫిర్యాదులు వచ్చాయని సమావేశంలో అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ల్యాండ్ నేచర్, క్లాసిఫికేషన్ సంబంధిత వివాదాల దరఖాస్తులు 1,00,835, రీసర్వే అనంతరం భూమి తగ్గిందని వచ్చిన పీజీఆర్ఎస్ దరఖాస్తులు 1,00,295, జాయింట్ ఎల్‌పీఎంలపై 2,40,479 ఫిర్యాదులు నమోదైనట్టు వివరించారు.

**రీసర్వే పురోగతిపై ప్రతీ నెలా నివేదిక..** ప్రస్తుతం 6,693 గ్రామాల్లో రీసర్వే పూర్తి కాగా, ఇంకా 10,123 గ్రామాల్లో చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే 2027 డిసెంబరు నాటికి రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ప్రతీ నెలా రీసర్వే పురోగతిపై నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. జాయింట్ లాండ్ పార్సెల్ మ్యాప్స్ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని, భూమి వివరాలు డేటా బేస్ ఆన్‌లైన్‌లో ఉంటే ఈసీ జారీ చేయడం సులభమవుతుందని సీఎం అన్నారు. అలాగే 22ఏ జాబితా నుంచి తొలగించాలని వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని సీఎం సూచించారు. 22ఏ ఫ్రీ హోల్డ్ భూముల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. డాక్యుమెంట్ల వివరాలను ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ లాంటి పటిష్ట వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. భూముల వివరాలు అన్నీ పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచితే వివాదాలు తలెత్తవని సూచించారు. డిస్ప్యూటెడ్ ల్యాండ్స్‌గా పరిగణించడం, వాటిని తొలగించడం వంటి అధికారం ఇన్నాళ్లూ జాయింట్ కలెక్టర్‌కు ఉండగా... ఇకపై డిస్ప్యూటెడ్ ల్యాండ్స్ పరిష్కరించే అధికారం ఆర్డీవోలకు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. చుక్కల భూములను 22ఏ జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. 1999 వరకూ ప్రాథమిక సహకార సంఘాల వద్ద తాకట్టు పెట్టిన అసైన్డ్ భూములు కూడా 22ఏ జాబితా నుంచి తొలిగించాలన్నారు. బంజరు భూములు 1954 కంటే ముందు సేల్ డీడ్స్ రిజిస్టర్ ఆఫ్ హోల్డింగ్స్‌ను 22ఏ నుంచి తొలగించాలని చెప్పారు.

**రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్ష్యం..** 'మున్సిపల్ పరిధిలో ఉన్న అసైన్డ్ భూములు మంత్రుల కమిటీ సిఫార్సు మేరకు 250 చదరపు గజాల లోపు స్థలాల్ని 50 శాతం బేస్ వాల్యూతో రెగ్యులరైజ్ చేయండి. అలాగే ఆక్వా కల్చర్ చేస్తున్న అసైన్డ్ భూముల్ని సబ్ రిజిస్ట్రార్ విలువ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలి. అలాగే...10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రం వెంటనే పొందేలా కార్యాచరణ రూపొందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానించిన సమాచారం ద్వారా ఆదాయ ధృవపత్రం ఇవ్వాలి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్ష్యంగా పెట్టుకున్నాం. మార్కెట్ విలువలతో భూమి విలువలు అప్ గ్రేడ్ చేయండి.' అని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

**రెవెన్యూ శాఖలో 86 శాతం వివాదాలు పరిష్కారం..** గత ఏడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ వరకు రెవెన్యూ శాఖకు 5,28,217 గ్రీవెన్సులు రాగా, వాటిలో 4,55,189 అంటే 86 శాతం గ్రీవెన్సులు పరిష్కారమయ్యాయని అధికారులు తెలిపారు.

## గో ఎహెడ్ రామ్మోహన్...సంక్షోభ వేళ మోడీ



**న్యూఢిల్లీ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ ఇండిగో విమానం సంక్షోభం నేపథ్యంలో చాలా ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. జాతీయ మీడియా అయితే ఇదే ఇష్యూ మీద ఫుల్ ఫోకస్ చేస్తూ కేంద్ర మంత్రిని గట్టిగా ప్రశ్నిస్తోంది. వేలాది మంది ప్రయాణీకులు వారితో పాటే ప్రభావితం అవుతున్న మరిన్ని వేల మంది ప్రజలతో ఇండిగో అతి పెద్ద సంక్షోభాన్ని దేశంలో క్రియేట్ చేసింది. ఈ కష్ట సమయంలో రామ్మోహన్ తాను చేయాల్సినవి అన్నీ చేస్తున్నారు. అయితే ఆయనకు విపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అలాగే మీడియా నుంచి కూడా ప్రెషర్ పెరుగుతోంది. అయితే ఇంతటి క్లిష్టమైన వేళ కూడా ఎక్కడా తగ్గకుండా తాను అనుకున్న విధంగా సంక్షోభాన్ని క్లియర్ చేసే పనిలో యువ కేంద్ర మంత్రి ఉన్నారు. ఆయన రాత్రీ పగలూ తేడా లేకుండా సమయం వెచ్చించి మరీ ఒక కొలిక్కి తీసుకుని వస్తున్నారు.


**పార్లమెంట్ లోనూ ధీటుగా :** ఇక ప్రస్తుతం శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. ఆన్ గోయింగ్ సెషన్ లో ఇది అతి పెద్ద ఇష్యూ కావడంతో మొత్తం విపక్షం అయితే కేంద్ర ప్రభుత్వం మీద కేంద్ర మంత్రి మీద కూడా తన బాణాలను ఎక్కు పెడుతోంది. కానీ రామ్మోహన్ తనకు ఉన్న వాగ్దాటితో సమయ స్ఫూర్తితో ధీటుగా వాటిని ఎదుర్కొని పదునైన జవాబులు ఇస్తున్నారు. అంతే కాకుండా ప్రభుత్వంగా తాము ఏమి చేసింది అన్నది సభ దృష్టిలో పెడుతున్నారు. ఇల ఒక వైపు శాఖాపరంగా ఒత్తిడి, మరో వైపు జాతీయ మీడియా ఇంకో వైపు పార్లమెంట్ లో ప్రతిపక్షం ఈ విధంగా ముప్పేట ఇబ్బందులు ఒకేసారి ఎదుర్కొంటున్న రామ్మోహన్ కి అతి పెద్ద అండ లభించింది. దేశాన్ని ఏలే ప్రధాని కేంద్ర ప్రభుత్వ సారధి అయిన నరేంద్ర మోడీ అయితే శభాష్ రామ్మోహన్ అని ప్రశంసించడం విశేషం.

**భారీ కితాబు :** సరైన సమయంలో ఏకంగా సమయస్ఫూర్తితో వ్యవహరించారంటూ కంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని నరేంద్ర మోదీ ప్రశంసలతో ముంచెత్తారు. శాఖాపరంగా సరైన నిర్ణయాలు తీసుకున్నారు అని కూడా మోడీ చెప్పడం విశేషం. మీ పనితీరు భేషుగ్గా ఉందని క్లిష్ట సమయంలో సమర్థంగా వ్యవహరిస్తున్నారు అని మోడీ మెచ్చుకోవడం విశేషం. విపక్షాల విమర్శలను ఏ మాత్రం పట్టించుకోవద్దని మీ పని మీరు చేసుకుంటూ పోవాలని మోడీ రామ్మోహన్ కి సూచించడం గమనార్హం.

**భారీ మద్దతుగానే :** దేశాన్ని ఏలే ప్రధాని నుంచి కేంద్ర మంత్రికి ఈ స్థాయి మద్దతు దక్కడం అంటే నిజంగా గ్రేట్ అని అంటున్నారు. పైగా మీ పనితీరు బాగుంది అని ప్రశంసించడం కూడా గొప్పగా చూడాలని అంటున్నారు. ఇక చూస్తే రామ్మోహన్ విపక్షాలకు అటు లోక్ సభ ఇటు రాజ్యసభలోనూ వివరణ ఇవ్వడమే కాకుండా శాఖాపరంగా ధీటైన తీరులో చెప్పాల్సింది చెప్పారని అంటున్నారు. కేంద్ర తీసుకుంటున్న చర్యల గురించి ఆయన చక్కగా వివరిస్తూ మోడీ ప్రభుత్వాన్ని పూర్తి స్థాయిలో ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన వందలాది విమానాలు రద్దు కావడంతో అది పెద్ద సంక్షోభానికి దారి తీసింది. అంతే కాదు దేశవ్యాప్తంగా ప్రయాణికులు అధిక సంఖ్యలో ఈ సమస్యకు ప్రభావితం అయ్యారు. వారు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యం ఉంది. దాంతో అందరి వేళ్ళూ కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడునే చూపించాయి. అందరి నుంచి ఆయన తీవ్రమైన విమర్శలను ఎదుర్కొన్నారు. కానీ ఆయన చాకచక్యంగా వ్యవహరిస్తూ మొత్తానికి పరిస్థితిని అదుపులోకి తెస్తున్నారు. ఈ మొత్తం విషయాలను స్టడీ చేసిన మీదటనే మోడీ రామ్మోహన్ ని మెచ్చుకున్నారు అని అంటున్నారు. దాంతో ఈ యువ మంత్రికి మోడీ మరింతగా రానున్న కాలంలో ప్రాధాన్యత ఇవ్వడం ఖాయమని అంటున్నారు.

## అపరిశుభ్రతే అసలు జబ్బు...ప్రజల్లో చైతన్యం పెంచాలి

**● స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనానికి వైద్యనిపుణులతో టాస్క్‌ఫోర్స్ ● ప్రభుత్వ చర్యలతో 48 శాతం తగ్గిన అంటువ్యాధులు ● డెంగ్యూ 56 శాతం, మలేరియా 11 శాతం, చికున్ గున్యా 46 శాతం తగ్గుదల ● సీజనల్ వ్యాధులను పూర్తిగా కట్టడి చేయాలి ● వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి, డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనం చేసేందుకు, భవిష్యత్‌లో దీన్ని పూర్తిగా నివారించేందుకు జాతీయ స్థాయి వైద్య నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేశించారు. సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ తీవ్రత, దాని బారిన పడినవారికి అందుతోన్న వైద్య సాయంపై సమీక్ష చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,592 మంది స్క్రబ్ టైఫస్ బారిన పడ్డారని సీఎంకు అధికారులు వివరించారు. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 420 కేసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ వ్యాధి కారణంగానే ప్రాణాలు పోతున్నట్లు ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదని చెప్పారు. చనిపోయిన 9 కేసుల్లోనూ కాజ్ ఆఫ్ డెత్‌పై పరిశీలన జరిపామని... స్క్రబ్ టైఫస్ వల్లనే చనిపోయారని ఎక్కడా నిర్ధారణ కాలేదని అధికారులు వివరించారు. ఇతర ఆరోగ్య సమస్యలు, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా ఆ 9 మంది చనిపోయినట్లు అధికారులు సీఎంకు తెలియజేశారు. ప్రజలు స్క్రబ్ టైఫస్ భారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని...వ్యాధి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో స్క్రబ్ టైఫస్ ప్రభావం ఉందని... ఈ వ్యాధికి సంబంధించిన కేసుల్లో ఏపీ 8వ స్థానంలో ఉందని తెలిపారు. తమిళనాడు, ఒడిస్సాలలో 7 వేలు చొప్పున కేసులు ఉన్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.....స్క్రబ్ టైఫస్‌ను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇదే సమయంలో జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ టాస్క్ ఫోర్స్ క్షేత్రస్థాయిలో పర్యటన ద్వారా ఇచ్చే నివేదికను అమలు చేయడంతో వ్యాధిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణ

**● విజన్ డాక్యుమెంట్ ద్వారా ముందుకెళ్తున్నాం ● మూలధనం, ఉత్పాదకత పెంచడం అంశంపై జరిగిన చర్చలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** తెలంగాణను ఆవిష్కరణల కేంద్రంగా మార్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్యూర్, క్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని విభజించి ప్రణాళికలు చేపట్టామని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీలో రెండవరోజు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యం కోసం మూలధనం, ఉత్పాదకత పెంచడం అంశంపై జరిగిన చర్చలో భట్టి మాట్లాడారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ముందున్నామని ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్‌పై దృష్టి పెట్టామన్నారు. రాష్ట్రాన్ని ప్యూర్, క్యూర్, రేర్‌గా విభజించి ప్రణాళికలు చేపట్టడంతో పాటు యువతకు ఉపాధి కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టామని వివరించారు. ప్రతిపక్షాలు విమర్శలు మాని సహకరించాలి :: రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని ఇందులో అంశాల వారీగా ఒప్పందాలు జరుగుతున్నాయని, కొందరు వ్యక్తులు, కొన్ని పార్టీలు మా విజన్ చూసి ఓర్వలేక పోతున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. పెట్టుబడులు రావడం నిరంతర పక్రియ అన్నారు. వచ్చిన పెట్టుబడులు రియాలిటీకి తీసుకురావడం మా ముందున్న లక్ష్యం అని నిన్న రెండు లక్షల కోట్ల కు పైగా పెట్టుబడులపై ఎంఓయూ జరిగిందన్నారు. ఇవాళ మరో రెండు లక్షల కోట్ల పెట్టుబడుల ఎంఓయూ జరగబోతోందని ప్రతిపక్షాలు విమర్శలు మాని సహకరించాలన్నారు. విమర్శలే ప్రధాన ఎజెండాగా ప్రతిపక్షాలు ఉంటే ఏంలాభం ప్రశ్నించారు.


**మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడ**

I.P. No. 74/2024

అన్నమరెడ్డి మంగ ... పిటిషనరు

మరియు

వై. శివయ్య మరియు ఇతరులు 26 ... రెస్పాండెంట్స్

Between :-

**రెస్పాండెంట్ నెం. 1** : వై. శివ, S/o. ఎల్లారావు, రెసిడెంట్ : N.S.M.S. స్కూల్ వెనుక, పటమట, విజయవాడ – 10, NTR జిల్లా.

**రెస్పాండెంట్ నెం. 8** : M. రాహుల్, S/o. రాము, R/o. గవర్నరుపేట, విజయవాడ – 2, NTR జిల్లా.

**రెస్పాండెంట్ నెం. 12** : Sk. మస్తానమ్మ, W/o. హుస్సేన్, R/o. విజయనగర్ కాలనీ, పంటకాలువ రోడ్డు, పటమట, విజయవాడ, NTR జిల్లా.

**రెస్పాండెంట్ నెం. 13** : C. జనని, W/o. ప్రభాకర్‌రావు, C/o. మెడ్‌ప్లస్, బాగయ్య బజారు, పంటకాలువ రోడ్డు, పటమట, విజయవాడ, NTR జిల్లా.

**రెస్పాండెంట్ నెం. 14** : నాగలక్ష్మి, W/o. రామారావు, R/o. 4వ రోడ్డు, RTC కాలనీ, పటమట, విజయవాడ, NTR జిల్లా.

**రెస్పాండెంట్ నెం. 15** : చంటి, S/o. శ్రీను, R/o. విజయనగర్ కాలనీ, పంటకాలువ రోడ్డు, పటమట, విజయవాడ, NTR జిల్లా.

**రెస్పాండెంట్ నెం. 18** : కోటేశ్వరరావు, S/o. నాట్ నోన్, R/o. పాములయ్య వారి వీధి, యనమలకుదురు, విజయవాడ, కృష్ణా జిల్లా.

**రెస్పాండెంట్ నెం. 19** : కోటేశ్వరమ్మ, W/o. నాట్ నోన్, R/o. పాములయ్య వారి వీధి, యనమలకుదురు, విజయవాడ, కృష్ణా జిల్లా.

**రెస్పాండెంట్ నెం. 22** : నాగిరెడ్డి, S/o. నాట్ నోన్, R/o. రామాలయం వీధి, కృష్ణలంక, విజయవాడ, NTR జిల్లా.

పై నెంబరు పిటీషన్ నందు రెస్పాండెంట్స్ నెం. 1, 8, 12, 13, 14, 15, 18, 19, 22 లకు నోటీసులు అమలు కానందున సదరు పిటిషనులోని రెస్పాండెంట్స్ నెం. 1, 8, 12, 13, 14, 15, 18, 19, 22 ల యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 09-01-2026వ తేదికి వాయిదా వేసినారు. కావున సదరు 09-01-2026వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు రెస్పాండెంట్స్ నెం. 1, 8, 12, 13, 14, 15, 18, 19, 22 లు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలను తెలుపుకొనవలయును. లేని యెడల సదరు పిటిషనులో రెస్పాండెంట్స్ నెం. 1, 8, 12, 13, 14, 15, 18, 19, 22 లు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.

**వాయిదా తేది : 09-01-2026**

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు

**ASAPU ESWARA RAO, M.B.A., LL.M.**
Advocate
# 29-28-64, Suryaraopet, Dasarivari Street,
Vijayawada-520002.Cell : 9866610928, 9363971289.
09-12-2025



**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA**

I.P. No. 26/2025

Between :-
Kotte Swarajya Lakshmi,
Prop. of Kamakshi Apparels ... Petitioner
And
Kolla Chandra Kala And 6 Others .... Respondents

**Respondent No. 7 :**
Mindala Chandra Sekhar, S/o. Durgaram, Door No. 26-19-1, Pinnala Vari Street, Gandhi Nagar, Vijayawada.

పై నంబరు గల పిటీషన్‌ను పిటీషనరు తనను ఇన్సాల్వెంటుగా ప్రకటించమని శ్రీ కోర్టు వారి ఎదుట దాఖలు పరచినారు. సదరు రెస్పాండెంటు నెం. 7 అయిన Mindala Chandra Sekhar,S/o. Durga Ram, Door No. 26-19-1, Pinnala Vari Street, Gandhi Nagar, Vijayawada వారు శ్రీ కోర్టు వారి నోటీసులు అందుకొనక జాప్యం చేయుచున్నారు. సదరు రెస్పాండెంటు నెం. 7 వారి హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు 07-01-2026వ తేదీకి వాయిదా వేసినారు. కావున రెస్పాండెంటు నెం. 7 వారు 07-01-2026 వ తేదీ ఉదయం గం. 10-30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ లేదా ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కావలెను. అట్లు హాజరు కాని ఎడల వారి పరోక్షమున తీర్మానించెదరు.

**వాయిదా : 07-01-2026**


(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో ప్రచురించటమైనది)

ఇట్లు

**Mr. R.V. Rama Krishna**
**J. Dileep Kumar**
Advocates
Vijayawada-2.
Cell : 9440175910
09-12-2025


## మిర్చి పంటలో తెగుళ్లపై అత్యవసర చర్యలు ప్రారంభించండి

**- ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**అమరావతి/ విజయవాడ, డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** మిర్చి పంటపై విస్తృతంగా కనిపిస్తున్న నల్ల తామర పురుగు దాడిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సీరియస్‌గా స్పందించారు. విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి ఉద్యానవన శాఖ డైరెక్టర్ డా. కే. శ్రీనివాసులతో ఫోన్ ద్వారా మాట్లాడిన మంత్రి, ప్రస్తుత పరిస్థితులపై పూర్తి నివేదికను వెంటనే అందించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని, పురుగు ప్రభావం ఉన్న ప్రాంతాలకు శాస్త్రవేత్తలను వెంటనే క్షేత్రస్థాయికి పంపాలని మంత్రి స్పష్టం చేశారు. మందుల పిచికారీపై శాస్త్రీయ సూచనలు, సాంకేతిక సలహాలను రైతులకు అందించేందుకు ప్రత్యేక బృందాలు పని చేయాలని సూచించారు. 2021 నుంచి రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో మిరప పంటపై నల్ల తామర పురుగు దాడి జరుగుతుండటంతో, ఈ సమస్యపై గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా శిక్షణలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఉద్యాన శాఖ సిబ్బందితో పాటు వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు క్షేత్ర సందర్శనలు చేపట్టి రైతులకు ప్రత్యక్ష మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నివారణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రత్యేక కార్యక్రమాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని హార్టికల్చర్ డైరెక్టర్ మంత్రి అచ్చెన్నాయుడికి వివరించారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకుంటుందని మంత్రి వెల్లడించారు.

## గోదావరి డెల్టాకు పూర్వవైభవం..

**● ఉభయగోదావరి జిల్లాల ముంపు నివారణకు లైడార్ సర్వే. ● జగన్ హయాంలో గోదారి డెల్టాకు తీవ్ర నష్టం. ● డెల్టా ఆధునీకరణకు చర్యలు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.**



**అమరావతి,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** గోదావరి డెల్టా ముంపు సమస్య పరిష్కరించడంతో పాటు, ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, దీని కోసం డెల్టా ప్రాంతంలో లైడార్ సర్వే కోసం రూ.13.4 కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. మంగళవారం అమరావతి సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై సంబందిత ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ డిసెంబర్ కు గోదావరి జిల్లాల్లో ముంపు సమస్య మరియు లాకులు, గేట్ల మరమ్మత్తులకు సమగ్ర డిపిఆర్ తయారు చేయాలని ఏజెన్సీని ఆదేశించారు. గత 5ఏళ్ళ వైసిపి పాలనలో గోదావరి డెల్టా మోడ్రనైజేషన్ కు నిధులు ఉన్నా పనులు చేయకపోవడమే కాకుండా సగంలో ఉన్న పనులను ప్రీక్లోజర్ చేసి, 150 ఏళ్ళలో గోదావరి డెల్టాకు ఎవరూ చేయలేనంత ద్రోహం చేసి, డెల్టా అభివృద్ధికి, ఆధునీకరణ పనులకు సైంధవుడిలా జగన్ అడ్డుపడ్డారని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఆధునీకరణ పనులు మధ్యలోనే నిలిపేయడంతో ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ముంపు సమస్య తలెత్తడంతో పాటు లాకులు గేట్లు మరమ్మత్తుల పనులు, డ్రైన్ల లో పూడిక తీత పనులు, ఏటిగట్లను బలోపేతం చేసే పనులు నిలిచిపోయి, పంటలు నాశనమైపోయిన పరిస్దితి వచ్చిందని అన్నారు. దీని కారణంగా ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ కు ధాన్యాగారంగా ఉన్న గోదావరిడెల్టా లో ఇప్పుడు మొదటి పంట వేయలేని పరిస్దతి వచ్చిందని, రెండో పంట మాత్రమే వేయాల్సి వస్తోందని, ఇలా డెల్టా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, గోదావరి డెల్టాకు పూర్వవైభవం తీసుకొచ్చేలా వెంటనే లైడార్ సర్వే పూర్తి చేసి, డెల్టా ఆధునీకరణ పనులు మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి నిమ్మల రామానాయుడు. గత ప్రభుత్వంలో నిధులు ఉన్నా కూడా కాలువలు, డ్రైన్లలో మట్టితీయకపోగా, లాకులు షట్టర్ల కు కనీసం గ్రీజు పెట్టడానికి ఒక్కరూపాయి కూడా విడుదల చేయలేదని, మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఇప్పటికే ధవళేశ్వరం బ్యారేజి కి కొత్త గేట్లను ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.150 కోట్లును మంజూరు చేశారని ఈసందర్భంగా గుర్తుచేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, గోదావరి డెల్టా సిస్టమ్ సిఈ, ఎస్ఈ,ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు మరియు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కొండలమ్మకు రూ.16.58లక్షల ఆదాయం....



గుడ్లవల్లేరు :డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీల్లో భక్తులు వేసిన కానుకల్ని మంగళవారం లెక్కించారు. మచిలీపట్నం భోగిరెడ్డిపల్లి గ్రూప్ కార్యనిర్వహణాధికారి అరుణ పర్యవేక్షణలో దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ధర్మకర్తల మండలి సభ్యులు తూము రాజ్యలక్ష్మీ, ముంగం ఆంజనేయులు, నూతలపాటి లక్ష్మి పావని, ఈఓ ఆకుల కొండలరావు, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ సిబ్బంది సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించారు. మొత్తం 45రోజులకు గాను నోట్లు ద్వారా రూ.14,71,730, చిల్లర ద్వారా రూ.1,86,345 వెరసి మొత్తము రూ.16,58,075తో పాటు అమ్మవారికి బంగారం అక్షరాల 920మిల్లీ గ్రాములు, వెండి 125గ్రాములు వచ్చిందని ఈఓ కొండలరావు తెలిపారు. హుండీల్లోని కానుకల లెక్కింపు కార్యక్రమములో దేవస్థాన సిబ్బంది, మచిలీపట్నం, వుయ్యూరు సేవా సమితి వారు, వేమవరం గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రజావాణిపై హరీష్ రావు నిరాధార ఆరోపణలు

***దిగజారి మాట్లాడుతున్న హరీష్***
***సీఎం ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి***

హైదరాబాద్, డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)సీఎం ప్రజావాణి ప్రజా సమస్యల పరిష్కారంలో దాదాపు 70% సక్సెస్ రేటు ఉందని, కానీ మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్ నాయకులు హరీష్ రావు సీఎం ప్రజావాణిపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని సీఎం ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు.వాస్తవాలు తెలుసుకోకుండా హరీష్ రావు మాట్లాడడం సరికాదన్నారు. శుద్ధ అబద్ధాలతో.. తప్పుడు సమాచారంతో హరీష్ రావు కాలం గడుపుతున్నారని చిన్నారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సీఎం ప్రజావాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక అని ప్రజాభవంలో అధికారిక కార్యక్రమాలు మాత్రమే జరుగుతాయన్నారు. కరీంనగర్ కు చెందిన గొడుగు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు పరిష్కారం కాలేదని హరీష్ రావు విమర్శించారని, అసలు ఆ వ్యక్తి ఎవరో తమ రికార్డుల్లో లేదన్నారు.హరీష్ రావు తన గౌరవాన్ని కాపాడుకోవాలని చిన్నారెడ్డి సూచించారు. కనీసం కన్నెత్తి చూసే పరిస్థితి కూడా లేని ప్రగతి భవన్ ఇనుప కంచెలను బద్దలు కొట్టి ప్రజా భవన్ గా మార్చి, సీఎం ప్రజావాణి ద్వారా ప్రజలు నేరుగా సమస్యలు చెప్పుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారని చిన్నారెడ్డి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున తాను, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ రెగ్యులర్ గా ప్రజావాణి నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని చిన్నారెడ్డి వివరించారు.

## సంగారెడ్డి మండలంలోని నాగపూర్ గ్రామంలో సర్పంచ్

**అభ్యర్థి చింతల బాలరాజ్ ప్రచారం వేగం.**

సంగారెడ్డి డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)నాగపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి చింతల బాలరాజ్ ప్రచారం ఊపందుకుంటోంది. గ్రామ ప్రజలను ఇంటింటికి వెళ్లి కలిసి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, పరిష్కార మార్గాలపై చర్చిస్తున్నారు.ప్రజలే శక్తి %–% గ్రామమే అభివృద్ధి కేంద్రం" అన్న నమ్మకంతో ప్రజల్లోకి వెళ్లి మద్దతు కోరుతున్న బాలరాజ్, గ్రామం అభివృద్ధి పట్ల తన కట్టుబాటును స్పష్టం చేస్తున్నారు.ప్రజలు సూచించిన ముఖ్య అంశాలు:మురికి కాల్వల నిర్మాణం..సీసీ రోడ్ల ఏర్పాటు..వీధి దీపాల మెరుగుదల...తాగునీటి సమస్య పరిష్కారం..క్రీడా ప్రాంగణ అభివృద్ధి..ఈ సూచనలను పరిగణలోకి తీసుకుని గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు బాలరాజ్ వెల్లడించారు.ప్రజల ఆశీర్వాదం లభిస్తే గ్రామాన్ని మరింత పురోగతి దిశగా తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు.

## 'అవినీతిని నిర్మూలిద్దాం- దేశాన్ని అభివృద్ధి చేద్దాం"

***అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి***
***1064 టోల్ ఫ్రీ నెంబర్ తో అవినీతికి అడ్డుకట్ట***
***జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్***
***అవినీతి నిరోధక వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ***

జగిత్యాల, డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)::అవినీతిని నిర్మూలిద్దాం- దేశాన్ని అభివృద్ధి చేద్దామని,అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి అవినీతి నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు,అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. ఉద్యోగస్తులు నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, రద్దీ ప్రాంతాల్లో వీటిని అంటించి ప్రజల్ని చైతన్యవంతం చేయాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు, ఆ హక్కును లంచంతో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, బి. రాజ గౌడ్, ఆర్డీఓ మధు సూదన్, విజిలెన్స్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకున్న..

**శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో కార్పొరేటర్లు తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ**





శేరిలింగంపల్లి,డిసెంబర్ 9 (వార్తాప్రభ): మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీ లో గల శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయం లో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయం లో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం కార్యక్రమం ను అంగరంగా వైభవంగా జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆశిస్తున్నాను అని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మనసారా అమ్మవారిని ప్రార్థిస్తున్నా అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ ఆత్మహత్య

**పిఎస్ లో ఫిర్యాదు చేసిన సోదరుడు.**



జవహర్ నగర్, డిసెంబర్ 9:(వార్తా ప్రభ) జిహెచ్ఎంసి చెత్త కాంట్రాక్టర్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జమ్మిగడ్డ కు చెందిన డి. నరసింహ (42) భార్య ఇద్దరు పిల్లలతో జమ్మిగడ్డలో నివాసం ఉంటున్నారు. నరసింహ జిహెచ్ఎంసి నందు చెత్త కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నాడు. అయితే కొంతకాలంగా జమ్మిగడ్డ కు చెందిన మహిళతో సన్నిహితంగా ఉంటున్నాడు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య అప్పుడప్పుడు గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 8వ తేదీన రాత్రి 7 గంటల సమయంలో నరసింహ ఆ మహిళ ఇంటికి వెళ్లి తలుపు వేసుకుని పడుకున్నాడు. రాత్రి సుమారు 9 గంటలకు మహిళ బెడ్ రూమ్ తలుపులు కొట్టగా నరసింహ ఎంతకు తలుపు తీయలేదు. ఈమెకు చుట్టుపక్కల వాళ్ళ సహాయంతో తలుపులు పగలగట్టి లోపలికి వెళ్లి చూడగా నరసింహ చీరతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని వేలాడుతున్నాడు. వెంటనే అతన్ని దగ్గరలోని ప్రైవేట్ హాస్పిటల్కు తీసుకెళ్లగా డాక్టర్లు పరీక్షించి చనిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు నరసింహ సోదరుడు దుర్గయ్య జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలి

**: సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భరోసా బృందం,సైబర్ సెక్యూరిటీ విభాగం అధికారులు సంయుక్తంగా సుజాతనగర్ లోని శ్రీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో లైంగిక వేధింపులు,సైబర్ భద్రతపై అవగాహనా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ బి.అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సైబర్ క్రైమ్ సీఐ ఎస్.జితేందర్,భరోసా ఇన్స్పెక్టర్ బి.రాము,భరోసా ఎస్సై అరుణ,భరోసా కో–ఆర్డినేటర్ రేణుక,భరోసా సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా డీఎస్పీ అశోక్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలు,నకిలీ ఖాతాలు,సైబర్ బుల్లీయింగ్,సైబర్ స్టాకింగ్, ఫోటోలు–వీడియోల మార్పు చేయడం (మార్ఫింగ్),మహిళలు,చిన్నారులపై ఆన్‌లైన్ లైంగిక నేరాలు వంటి అంశాలపై వివరించారు.వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో లేదా అసురక్షిత సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో పంచుకోవద్దని సూచించారు.ఆన్‌లైన్ బెట్టింగ్,నకిలీ ప్రొఫైల్ మోసాలు మరియు డిజిటల్ వేదికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.లైంగిక దాడులు మరియు వేధింపులకు గురైన బాధితులకు భరోసా కేంద్రం అందించే సేవలను గురించి వివరించారు.అలాగే మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక,మానసిక,సామాజిక ఆర్థిక సమస్యలను వివిధ ఉదాహరణలతో వివరించారు.భరోసా కేంద్రం స్థాపన అవసరాన్ని,అందించే సేవలను మరియు పిల్లల రక్షణ కోసం అమలు చేసే పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు.యువత,మహిళలు సైబర్ వాతావరణంలో సురక్షితంగా ఉండేందుకు,జరిగే ఏవైనా వేధింపులను నిర్భయంగా ఆవిష్కరించి సహాయం పొందేందుకు అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## పబ్లిక్ మీటింగ్ లకు, ర్యాలీ లకు అనుమతి తీసుకోవాలి

**డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్ పి యస్. పరిధిలోని బేతంపూడి గ్రామ ప్రజలకు ఎలక్షన్ పై కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు దృష్ట్యా, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరుగడానికి ప్రజలు కింది మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తుందని అన్నారుఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, గ్రూప్ తగాదాలు, ర్యాలీలు, అల్లర్లు జరుగకుండా పోలీసులకు సహకరించాలని ఎవరు చట్టాన్ని ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని డబ్బు మద్యం బహుమతులు పంపిణీ నిషేధం అన్నారుప్రతి ఓటర్ తన ఇష్టమైన అభ్యర్థికి ఎటువంటి ఒత్తిడి లేకుండా ఓటు వెయ్యాలనిఓటర్లను బెదిరించడం, బలవంతం చేయడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలు నేరం అని ప్రచారం నిర్ణయించిన సమయాల్లో మాత్రమే చేయాలనిస్పీకర్లు, మైకులు, పోస్టర్లు, ర్యాలీలు అనుమతి ఉన్నప్పుడు మాత్రమే నిర్వహించాలి అని అన్నారుపోలింగ్ స్టేషన్ వద్ద మొబైల్ ఫోన్లు, పార్టీ చిహ్నాలు, ప్రచారాలు చేయకూడదనిక్యూలో నిలబడి శాంతియుతంగా ఓటు వేయాలని అన్నారుసోషల్ మీడియా ద్వారా ఎదుటి వ్యక్తులను కించపరిచే విధంగా పోస్ట్ లు పెట్టకూడదని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారి గురించి, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని అన్నారుఈ కార్యక్రమం లో చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్ ఐ రమాదేవి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థికె ఓటు వేయండి

***బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ప్రవీణ్ నే గెలిపించండి***
***బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్***





దంతాలపల్లి డిసెంబర్09(వార్తా ప్రభ): స్థానిక మండలం వేములపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీల ప్రవీణ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ డోర్నకల్ ఇంచార్జ్ డిఎస్ రెడ్యానాయక్ అన్నారు, మంగళవారం ఎన్నికల ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములపల్లి గ్రామంలో గ్రామ ప్రజలతో భారీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమైందని కెసిఆర్ చేసిన అభివృద్ధి పథకాలను గుర్తుపెట్టుకుని అన్ని గ్రామాలలోబిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రవీణ్ ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని వేములపల్లి గ్రామంలో అభ్యర్థి ప్రవీణ్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆయన కోరారు గ్రామ అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పేర్కొన్నారు, ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఆదరించి అండగా నిలబడితే గ్రామ అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని ప్రజలను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఒలాద్రి మల్లారెడ్డి, కిషోర్, బిఆర్ఎస్ మండల నాయకులు గుండ గాని యాకయ్య వెంకన్న,భిక్షం రెడ్డి,కుర్యావుల గణేష్, నవీల నరసయ్య దేవమ్మ, రాచకొండ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## బేసిక్ మౌంటెనీరింగ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన హర్ష వర్ధన్





కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9, (వార్తాప్రభ) : బి ఎన్ ఎన్సీసీ, 10/2 కంపెనీ, వివేకానంద డిగ్రీ కాలేజీకి చెందిన హర్ష వర్ధన్ నవంబర్ 2 నుండి డిసెంబర్ 5 వరకు నిర్వహించిన బీఎంసీ (బేసిక్ మౌనంటైనీరింగ్ కోర్స్) ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణ శిబిరం సిక్కింలోని ఇండియన్ హిమాలయన్ సెంటర్ ఫర్ అడవెంచర్ మరియు ఈ సి ఓ టూరిజం (ఐ హెచ్ సి ఏ ఈ ) లో జరిగింది. ఈ కోర్స్‌లో భాగంగా హర్ష వర్ధన్ పర్వతారోహణలో అవసరమైన అనేక సాంకేతికతలను నేర్చుకున్నారు. ముఖ్యంగాట్రెక్కింగ్, జుమరింగ్, రాపెల్లింగ్, డిసెండింగ్, స్నో వాక్, ఐస్ ఆక్స్ వినియోగం, ఐస్ వాల్ వాక్, రోప్ ఫిక్సింగ్ వంటి పద్ధతులపై ప్రత్యేక శిక్షణ పొందారు. అదేవిధంగా అత్యంత కీలకమైన సెల్ఫ్ – అరెస్ట్ టెక్నిక్యూస్ నేర్చుకొని ప్రాక్టికల్‌గా అభ్యాసం చేశారు.శిక్షణ సమయంలో 5200 మీటర్ల ఎత్తును విజయవంతంగా అధిరోహించడం ఆయన కోర్సులో విశిష్ట ఘట్టంగా నిలిచింది.భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని, పర్వతారోహణ రంగంలో ముందుకు సాగాలని హర్ష వర్ధన్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

## గణేష్ మండప కూల్చివేతను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తా

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9, (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ 127 –రంగారెడ్డి నగర్ డివిజన్ ఐడిపిఎల్ గూడెన్ మెట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో గల గణేష్ మండపాన్ని గత శనివారం మధ్యాహ్నం తెలంగాణ హౌసింగ్ బోర్డ్ అధికారులు కూల్చి వేశారు. ఈ విషయాన్ని మండప నిర్వాహకులు, బస్తీ వాసులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మంగళవారం గూడెన్ మెట్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గణేష్ మండప కూల్చివేత విషయాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు, క్రాంతి యాదవ్, జల్దా లక్ష్మీనాథ్, సతీష్ గట్టోజీ, కార్తీక్ గౌడ్, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, కాలనీ వరకు ఎస్ . శ్రీనివాసులు, అశోక్, ప్రభు, శ్రీకృష్ణ, జి .యాదగిరి, సాయి, నాగరాజు, ప్రవీణ్, టీ.రాజు తదితరులు పాల్గొన్నారు.

## మనలోని దుర్గునాలను జయించి సద్గుణాల వైపు మనల్ని నడిపేదే అయ్యప్ప మాలధారణ

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9, (వార్తాప్రభ) కుత్బుల్లాపూర్ 132 –జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లో ని అంగడిపేట వివిఎస్ఆర్ వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహపడిపూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మనలోని దుర్గునాలను జయించి సద్గుణాల వైపు మనల్ని నడిపేదే అయ్యప్ప మాలధారణ అని, అయ్యప్ప దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, వెంకటేష్ నాయి, భజన వేణు గౌడ్ గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన మహా తల్లి సోనియా గాంధీ : ఎమ్మెల్యే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)సోమాజిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరయ్యారు. నవీన్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 9 నాడు సోనియా గాంధీ యావత్ తెలంగాణ ప్రజానీకాని ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు.

# ఎడిటోరియల్

## ఇండియాపై ఇంకా కోపం తగ్గలేదా ట్రంప్

పనిలేనోడు రోజంతా ఎప్పుడు ఎవరో ఒకరి మీద పడి ఏడుస్తూనే ఉంటాడట.. ఇప్పుడు మన డొనాల్డ్ ట్రంప్ పరిస్థితి అలానే తయారైంది. అవును.. తన దేశంలో తనపై వ్యతిరేకతను తగ్గించుకోక ఇతర దేశాలపై పడి ఏడుస్తున్నాడు. ఇండియాపై ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక ట్రారిఫ్ లు వేసిన పెద్దమనిషి ఇప్పుడు ఇంకా ఆ కసి తీరనట్టు మరిన్ని ప్లాన్ చేస్తున్నాడు. ఇండియా, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభించడానికి సిద్ధమవుతున్న వేళ ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్ నుంచి దిగుమతయ్యే బియ్యంపై అదనపు సుంకాలు విధించాలని అమెరికా అధ్యక్షుడు యోచిస్తున్నట్టు సమాచారం. చౌకైన విదేశీ వస్తువుల దిగుమతి తమ ఉత్పత్తిదారులను దెబ్బతీస్తోందని అక్కడి రైతులు చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో ట్రంప్ ఈ అంశాన్ని పరిశీలిస్తున్నారు. అమెరికా రైతుల కోసం 12 బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీని ప్రారంభించేందుకు వైట్ హౌస్ లో జరిగిన ఓరౌండ్ టేబుల్ సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. పలుదేశాలు చౌక ధరలకే బియ్యాన్ని అమెరికా మార్కెట్ లోకి 'డంప్' చేస్తున్నాయనే వాదనలను తమ ప్రభుత్వం పరిశీలిస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న రైతులు, సబ్సిడీ పొందిన బియ్యం దిగుమతులు తమ మార్కెట్ లను దెబ్బతీస్తున్నాయని.. దేశీయ ధరలను తగ్గిస్తున్నాయని వాదించారు. పలు దేశాలు మోసం చేస్తున్నాయని.. అందుకే సుంకాల విధింపు చేపడుతున్నట్టు ట్రంప్ పేర్కొన్నారు. ఇక ఈ సమావేశంలోనే ఓ రైస్ మిల్ సీఈవో మెరిల్ కెన్నడీ మాట్లాడుతూ అమెరికా మార్కెట్ లోకి తమ ఉత్పత్తులను డంప్ చేస్తోన్న దేశాల్లో భారత్, థాయిలాండ్, చైనాలు ప్రధానంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. గతంలో ప్యూర్టోరికోకు తామే బియ్యం ఎగుమతి చేసేవాళ్లమని.. కానీ ఇప్పుడు చైనా వస్తువులు అక్కడికి కూడా వెళుతున్నాయని ఆయన వాపోయారు. దక్షిణాది రాష్ట్రాల్లో తాము అనేక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే ట్రంప్ సీరియస్ చర్యల దిశగా అడుగుల వేస్తున్నారు. అమెరికా రైతుల ఉత్పత్తులన దెబ్బతీసేలా ఉన్న దేశాల జాబితాను సమర్పించాలని అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య కార్యదర్శి బెసెంట్ ను ఆదేశించారు. బెసెంట్ ఈ జాబితాలో భారత్, థాయ్ లాండ్, చైనాలు ముందున్నాయని తెలిపారు. వీటిపై సత్వరం చర్యలు తీసకంటామని ట్రంప్ రైతులకు హామీ ఇచ్చారు.


## ప్రజా పోరాటమే అవినీతికి ప్రతిఘటన

**రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు**



గుంటూరు టౌన్ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రజా పోరాటమే అవినీతికి ప్రతిఘటన అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు తెలియజేశారు. గుంటూరు బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ఆమ్ ఆద్మీ పార్టీ, అమరావతి సాహితీ మిత్రులు సంయుక్తంగా నిర్వహించిన "అవినీతి వ్యతిరేక కవి సమ్మేళనం"లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిరంతర చైతన్యమే నీతిని కాపాడుతుందని ఆయన తెలియజేశారు. అమరావతి సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షులు డా రావి రంగారావు అధ్యక్షత వహించిన సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనరు శీర రమేష్ కుమార్ మాట్లాడుతూ అవినీతి వ్యతిరేక కవితల పోటీలో పాల్గొన్న వంద మంది కవులను ఆయన అభినందించారు. నీతి కోసం ధైర్యంగా అవినీతిని ప్రశ్నించాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. నిజాయితీ మారు రూపాలైన వ్యక్తులను ఎన్నుకుంటూ ఉంటే స్వచ్ఛ రాజకీయాలు పరిమళిస్తాయని ఆయన భావించారు. డా. వెలువోలు నాగరాజ్య లక్ష్మి ప్రసంగిస్తూ అవినీతి వ్యతిరేకించటం కవులు కళాకారుల బాధ్యత అంటూ చక్కని అవినీతి వ్యతిరేక పోరాట కవిత్వం రాసిన కవులను మెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్ ప్రసంగిస్తూ ఓటర్లలో వివేకం పెరగాలని, లంచా లిచ్చే దుష్ట సంస్కృతిని విడనాడి ప్రశ్నే ఆయుధంగా సాగాలని కోరారు. అవినీతి వ్యతిరేక కవితల పోటీలో ప్రథమ బహుమతి పొందిన ఇంద్రగంటి మధుసూదనరావు (నెల్లూరు) ను, ద్వితీయ బహుమతి పొందిన డా. ఎన్. సిహెచ్. సుధా మైథిలి (గుంటూరు)ను, తృతీయ బహుమతి పొందిన యర్రాబత్తిన మునీంద్ర (నెల్లూరు)ను ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు డా. టి. సేవ కుమార్, డా రావి రంగారావు, డి. వెంకటేశ్వర్లు, నాగ రాజ్య లక్ష్మి నగదు బహుమతులతో, శాలువాలతో, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. పింగళి భాగ్య లక్ష్మి నిర్వహించిన అవినీతి వ్యతిరేక కవితల పఠనంలో బహుమతులు పొందిన కవులతో పాటు చల్లా సత్యవతి (పల్నాడు), సంబరాజు రమణి, గోలి హనుమచ్ఛాస్త్రి, యక్కంటి పద్మావతి, గడల శివప్రసాద్, టి. ధనుంజయరెడ్డి, కారంచేటి విజయకుమార్, వక్కలగడ్డ వెంకటేశ్వరరావు, ఇ. చంద్రయ్య, మేడిశెట్టి సుభద్ర కృష్ణ, పి. కృష్ణ భార్గవి, యర్రగుంట్ల పాణి రావు, పి. శ్రీనివాసాచారి, బండికల్లు జమదగ్ని మొదలైన కవులు పాల్గొని అవినీతి రాక్షసిపై పదునైన కవిత్వ బాణాలను సంధించారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిరునవ్వులు సిరి పువ్వులు



అందము దరహాసము
ముఖమున మధుమాసము
కల్గియుంటే గనుక
బ్రతుకు ఆనందభరితము
వికసించిన కుసుమాలు
వెలుగులీను దీపాలు
వదనాన మందహాసము
ఘన తేజము, ఉత్తేజము
మోవిని నగవులు చిందిన
హరివిల్లుయై వెలసిన
ముగ్ధమనోహరం కదా
దాన్ని కల్గియుండు సదా
ఆరోగ్య ప్రదాతలే
ఆయుష్షు కారకాలే
చెదరని చిద్విలాసము
ఆనంద కారణాలే

**-గద్వాల సోమన్న,**

గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

## కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని జయప్రదం చేయండి

- మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ ద్వారా కోట్ల రూపాయలు దోచుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ మెడికల్ కాలేజిల ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల మద్దత్తు కూడ కట్టేందుకు కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో నిర్వహించిన నేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గంలో సుమారు 65వేల పై చిలుకు సంతకాలను స్వీకరించినట్లు మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు మంగళవారం బ్రాహ్మణ వీధిలో గల తన కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ పేదవాడికి ఉచిత వైద్య విద్య అందించేందుకు నాడు జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను నిర్మించాలని సంకల్పించి 5 మెడికల్ కాలేజ్ లను ప్రారంభించడం కూడా జరిగిందని కానీ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేయడానికి పిపిపి విధానాన్ని తీసుకువచ్చి పేదవాడికి వైద్య విద్యను దూరం చేస్తున్నారన్నారు. మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ ద్వారా కోట్ల రూపాయలు దోచుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. తమ అధినేత జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గంలో స్వీకరించినటువంటి సంతకాల పత్రాలను బుధవారం నాడు స్థానిక భవానీపురం శివాలయం సెంటర్ లోని వైసిపి నాయకులు కొనకళ్ల విద్యాధరరావు నివాసం వద్ద నుంచి ఓ వాహనంలో ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో అప్పుజెప్పడం జరుగుతుందని తెలిపారు. కావున నియోజకవర్గంలో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పదాధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ నెల 15వ తేదీన జిల్లా కార్యాలయం నుంచి రాష్ట్ర కార్యాలయానికి సంతకాల స్వీకరించిన పత్రాలు చేరవేయడం జరుగుతుందన్నారు. 17వ తేదీన తమ అధినేత జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో గవర్నర్ కి కోటి సంతకాల పత్రాలను అందజేయడం జరుగుతుందని కావున పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ నగర్ దుర్గ గుడి లడ్డు విక్రయశాల సమీపంలో వీధి విక్రయదారులను కొనసాగించాలి

**విజయవాడ టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు మారుతి**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9: (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక కనకదుర్గ నగర్ వెలుపల దుర్గగుడి లడ్డు విక్రయశాల సమీపంలో సర్వీస్ రోడ్డు వద్ద వీధి విక్రయదారులను తొలగించడం సరికాదని, వారిని అక్కడ కొనసాగించాలని దేవాదాయశాఖ కమిషనర్, దుర్గ గుడి ఈవో, ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగాన్ని విజయవాడ టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు సి.హెచ్.ఎల్.వి. మారుతీ రావు కోరారు. మంగళవారం పలువురు వీధి విక్రయ దారులైన మహిళలు మారుతీ రావును కలిసి తమను లడ్డు విక్రయశాల సమీప ప్రాంతం నుంచి తొలగించడం వల్ల జీవనోపాధి కోల్పోయి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. తమకు ఆ ప్రాంతంలో వ్యాపారం చేసుకునేందుకు అనుమతి ఇచ్చి జీవనోపాధి కల్పించేలా అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ వారు ఆయనకు ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మారుతీరావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి శ్రీ కనకదుర్గమ్మ తల్లి పాదాల చెంత వీధి వ్యాపారాలు చేసుకుంటున్న విక్రయదారులను కొద్ది నెలల క్రితం హఠాత్తుగా అధికారులు తొలగించారని, ఆనాటి నుండి వారు జీవనోపాధిని కోల్పోయి అప్పులు పాలై దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. ఎక్కువమంది మహిళలు ఈ ప్రాంతంలో బొమ్మలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని, అటువంటి వారిని అక్కడనుండి తొలగించి జీవనోపాధిని తీసివేయడంతో వారంతా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దేవాదాయశాఖ అధికారులు, దుర్గగుడి ఈవో,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ పోలీస్ కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తదితర ఉన్నతాధికారులంతా ఈ ప్రాంతంలోని వీధి విక్రయదారుల విషయమై మానవతా దృక్పథంతో ఆలోచించాలని ఆయన కోరారు. అలాగే ఎంతో పవిత్రమైన లడ్డు విక్రయశాల సమీపంలో వాష్ రూమ్ లను ఏర్పాటు చేయడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుందని మారుతి చెప్పారు. మహిళా వీధివిక్రయదారులు ధనకొండ దేవి, కలవకొల్లు నరసమ్మ, అల్లం శెట్టి దుర్గమ్మ, గిరి దుర్గ తదితరులు మాట్లాడుతూ బొమ్మలు అమ్ముకుంటూ జీవనోపాధిని పొందుతున్న తమను అక్కడి నుండి తొలగించడంతో అనేక ఇబ్బందులు పాలై అతి కష్టం మీద జీవనం గడుపుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎన్నో ఏళ్ల నుండి దుర్గమ్మ పాదాల చెంత వీధి వ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుతూ వస్తున్నామని వారు చెప్పారు. అధికారులు దయచేసి తమను ఆ ప్రాంతంలో అనుమతించాలని వారు విజ్ఞప్తి చేశారు.


## మెరుగైన వైద్యం కోసం యల్ ఓ సి అందచేత



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 34 వ డివిజన్ కు చెందిన వ్యిద గీత గుండెకు సంబంధించిన వ్యాధితో బాధ పడుతోంది.. ఆమెకు బైపాస్ సర్జరీ చేయలని వైద్యులు చెప్పారు.. నిరుపేద కుటుంభానికి చెందిన భాదితురాలికి అంత వైద్యం చేసుకొనే స్థోమత లేకపోవడంతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచలి సత్యన్నారాయణ చౌదరి (వైయస్ సుజనా చౌదరి) కార్యాలయాన్ని తెలుగుదేశం నాయకులు నాహెద్ ద్వారా సంప్రదించగా వెంటనే స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపి సహాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం %=౦%.411830/- యల్ ఓ సి ని మంజూరు చేసింది. ఈ యల్ వో సి పత్రాలను నేడు యం యల్ ఏ కార్యాలయంలో 34 వ డివిజన్ కు చెందిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అట్లూరి కొండా, జనసేన పార్టీ అధ్యులు ఆకుల రవిశంకర్ లతో పాటూ బిజెపి నాయకులు బొబ్బిలి లీలా కుమార్, తెలుగుదేశం నాయకులు షేక్ సుబానితో పాటూ యం యల్ ఏ కార్యాలయ కార్యదర్శి పి శ్రీధర్ లు వ్యిద గీతకు అందజేశారు. యల్ ఓ సి పత్రాలను అందుకొన్న లబ్దిదారులు శాసనసభ్యులు సుజనా చౌదరి మరియు సత్వరం స్పందించి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భవాని దీక్షల విరమణ సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల టెంపుల్ పరిసర ప్రాంతాలను సి పి పర్యటన

***గిరిప్రదక్షణ ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు***



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 11నుండి ప్రారంభమయ్యే భవాని దీక్షల విరమణ కార్యక్రమం 15 న జరిగే మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తుంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు అమ్మవారి మాలాధారణ చేసి దీక్షా విరమణ కోసం విజయవాడకు వస్తారు. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , టెంపుల్ ఈ.ఓ., ఇతర అధికారులతో కలిసి టెంపుల్ పరిసర ప్రాంతాలను, గిరి ప్రదక్షణ ప్రాంతాన్ని, స్నాన ఘాట్లను హొమగుండాలు మరియు విరుముడుల స్టాండ్ల ఏర్పాటు ప్రదేశాలను స్వయంగా నడుచుకుంటూ పరిశీలించారు. అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. గిరిప్రదక్షణ సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లపై సూచనలు చేయడంతో పాటు, దర్శన సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. క్యూలైన్లను, దర్శనం అనంతరం భక్తులు వెళ్లే మార్గాలను కూడా పరిశీలించి పటిష్ట మైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సారి భవాని దీక్షా విరమణను అత్యుత్తమంగా నిర్వహించేందుకు ఎక్కడా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా ఉండే విధంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మోడల్ గెస్ట్ హౌస్ నందు ఏర్పాటు చేస్తున్న కంట్రోల్ రూం ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ , డి.సి.పి. శ్రీమతి షీరిన్ బేగం ఐ.పి.ఎస్., ఈ.ఓ. శీనా నాయక్ , ఏ.డి.సి.పి. గుణ్ణం రామ కృష్ణ , ఏ.సి.పి.లు, ఎన్.వి.దుర్గారావు , డి.పావన్ కుమార్, రామ చంద్రరావు , ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.





## నీటి పరీక్షలు నిర్వహించి, శుద్ధమైన తాగునీరే భక్తులకు పంపిణీ చెయ్యండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**








**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నీటి పరీక్షలు నిర్వహించి, శుద్ధమైన తాగునీరే భక్తులకు పంపిణీ చెయ్యాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఎం జి రోడ్డు, పున్నమి ఘాట్, కృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్ ప్రాంతాలన్నీ పర్యటించి భవాని దీక్ష విరమణల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా ఎంజీ రోడ్ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద పునః నిర్మాణం చేస్తున్న మరుగుదొడ్లను పరిశీలించారు. త్వరగా పూర్తిచేసి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పున్నమి ఘాట్, కృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్ ప్రాంతాలన్నీ పర్యటించి భవాని దీక్ష విరమణలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు అన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కల్లా తాత్కాలిక మరుగుదొడ్లన్నీ నిర్ణీత ప్రదేశాలలో అమర్చి, బుధవారం ఉదయం కల్లా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 7 స్టాక్ పాయింట్లు, 83 వాటర్ పాయింట్లకు వచ్చే నీళ్లన్ని ఏ కంపెనీ వారు పంపిస్తున్న వాటి నీటి పరీక్షలు నిర్వహించి, శుద్ధమైన తాగునీరే భక్తులకు పంపిణీ విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి,పర్యవేక్షణ ఇంజనీర్ ఇంచార్జ్ ఏ.శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## పశ్చిమ లో స్వచ్ఛ సైనికులకు సన్మానం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది నీ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం లో ఘనంగా సత్కరించారు.. జాతీయ స్థాయిలో స్వచ్ఛ భారత్ అభియాన్ క్రింద నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ర్యాంకింగ్ నిర్వహించింది.. భారత ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ లో 7 స్టార్ రేటింగ్ ప్రకటించిన ర్యాంకులలో విజయవాడ కార్పొరేషన్ కు 4 వ స్థానం దక్కింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నగరంలోని 42 వ డివిజన్ పరిధిలో పని చేసే శానిటేషన్ కార్మికులను విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుల శ్రీ యలమంచలి సత్యన్నారాయణ చౌదరి (వైయస్ సుజనా చౌదరి) ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ యన్ డి ఏ నాయకుల ద్వారా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 42 వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గారావు తో పాటూ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, 42 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనుష, 42 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, 42 వ డివిజన్ బి జె పి పార్టీ అధ్యక్షులు బెన్నాబక్తుల సోమేశ్వరరావు వియంసి మాజీ స్టాండింగ్ కమిటి మెంబర్ దాడి అప్పారావు మరియు యంయల్ ఏ కార్యాలయ కార్యదర్శి పి శ్రీధర్ గారు పాల్గొని కార్మికులకు నూతన వస్త్రాలను బహుకరించారు.

## సర్వసభ్య సమావేశం ప్రతిపాదనలపై కమిషనర్ శాఖాధిపతులతో సమీక్ష

**అజెండా అంశాలపై ప్రస్తుత పరిస్థితుల పరిశీలన, చర్యలపై దృష్టి**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో రానున్న సాధారణ సర్వ సభ్య సమావేశం లోగల అజెండా విషయాలపై శాఖాధిపతులతో చర్చించారు. విజయవాడ నగరాభివృద్ధికి ప్రజా ప్రతిపాదనలకు పొందుపరిచిన సాధారణ సర్వసభ్య సమావేశపు అజెండాలో అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిపై ప్రస్తుతమున్న స్థితిగతులు, తీసుకోవాల్సిన చర్యలు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని అన్నారు. జోన్ వారీ అభివృద్ధి పనులు, ప్రజలకు అందించాల్సిన మౌలిక సదుపాయాలు అందించే కౌన్సిల్ ఎజెండా ప్రతిపాదనలు సహకరించాలని అన్నారు.

# అక్రమ రవాణా బాధిత మహిళలు, బాలికలకు సామాజిక గౌరవం పునరుద్ధరించేందుకు ప్రభుత్వం ముందడుగు వేయాలి

**అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం- మానవ అక్రమ రవాణా బాధితుల రాష్ట్ర ఫోరం "విముక్తి" డిమాండ్స్**







**విజయవాడ : డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం మనందరికీ మానవ హక్కుల గురించి గుర్తు చేసే రోజు. కులం, వర్గం, లింగం, ఆర్థిక పరిస్థితి ఏదైనా సరే, ప్రతి మనిషికి గౌరవం, సమానత్వం, హింస లేకుండా జీవించే హక్కు భాదితులమైన మనకు ఉంది. కానీ రాష్ట్రం అలాగే దేశంలో వేలాది మంది మానవ అక్రమ రవాణాకు గురైన భాదిత మహిళలు, బాలికలు మానవ హక్కులు పొందలేక చీకటిలో మగ్గి పోతున్నారని విముక్తి కార్యదర్శి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం స్థానిక గాంధీనగర్ హొటల్ ఎస్.ఎన్.ఆర్ లో "హెల్ప్" స్వచ్ఛంద సంస్థ మరియు అక్రమ రవాణా భాదితుల రాష్ట్రస్థాయి ఫోరమ్ "విముక్తి" ఆధ్వర్యంలో భాదిత మహిళలతో సమావేశం జరిగింది. ఈ సమావేశం కు అధ్యక్షత వహించిన విముక్తి కార్యదర్శి శాంతి మాట్లాడుతూ రాష్ట్రంలో పునరావాసం, రక్షణ, సంరక్షణ పేరుతో కూడా భాదిత మహిళలు, బాలికలను షెల్టర్ హౌమ్‌లో నెలలు, సంవత్సరాల తరబడి ఉంచడం, వాళ్ళు అవమానకర పరిస్థితులు, నిర్బంధం, నిర్ణయాధికార హీనత ఆ భాదితులల్లో కొనసాగుతూనే ఉన్నాయి. ఇది పునరావాసం కాదు – ఇది వారి తీవ్ర మనోవేదనకు కొనసాగింపు అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మానవ అక్రమ రవాణా భాదితులు ఎదుర్కొంటున్న శారీరక, లైంగిక, మానసిక, ఆర్థిక దోపిడీ నిరంతర శ్రమను "మానవ హక్కుల స్వరూపానికే విరుద్ధమైన హానికరం" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అక్రమ రవాణా బాధితులకు నిర్దిష్టమైన పునరావాసం, నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ ద్వారా వారికి సమాజంలో గౌరవం పునరుద్దరించేందుకు ప్రణాళిక రూపొందించాలని విముక్తి డిమాండ్ చేస్తున్నది అని ఆమె అన్నారు. విముక్తి కార్యవర్గ సభ్యులు వరలక్ష్మి మాట్లాడుతూ 2019 నుండి 2023 జూన్ వరకు, ఆంధ్రప్రదేశ్‌లోని 21 స్వధార్ హౌమ్స్ మరియు ఐదు ఉజ్వల హౌమ్స్‌లో 2,737 మంది మానవ అక్రమ రవాణా భాదితులను చేర్చారు. కానీ వీరిలో 80 శాతం మందికి ఎటువంటి పునరావాస కార్యక్రమాలు తో పాటు ఇళ్ళ స్థలాల కేటాయింపు, రేషన్ కార్డులు వంటివి అందలేదన్నారు. అలాగే వీరిలో 10 మందికి మాత్రమే నష్టపరిహారం క్రింద జిల్లా న్యాయ సహాయ కేంద్రాల ద్వారా సహాయం అందింది అంటూ మిగిలిన 2,727 మందికి ఎటువంటి నష్ట పరిహారం అందలేదన్నారు. అందుకు ముఖ్య కారణాలు వివరిస్తూ ప్రభుత్వం మరియు షెల్టర్ హొమ్స్ వద్ద బాధితుల వ్యక్తిగత సంరక్షణ ప్రణాళికలు లేకపోవడం, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం మందగించడం, మానసిక ఆరోగ్య సేవల కొరత, దీర్ఘకాలిక సంస్థాగతీకరణ. వీటిని వెంటనే పరిష్కరించాలని వరలక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. విముక్తి సంయుక్త కార్యదర్శి దుర్గ మాట్లాడుతూ 2003 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం జి ఓ నెంబర్ : 1/2003 తో ప్రవేశపెట్టిన యాంటీ ట్రాఫికింగ్ పాలసీ ద్వారా భారతదేశానికి మన రాష్ట్రమే ఆదర్శంగా నిలిచినది అని ఆమె గుర్తు చేశారు. కానీ 2019 తరువాత ఈ పాలసీ అమలు పూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఫలితంగా 2016–2023 మధ్య అక్రమ రవాణా నుంచి రక్షించబడిన 2,760 మంది బాధితుల్లో 85 శాతం మందికి ఎటువంటి సహాయం అందలేదు. ఇది కేవలం పాలసీ వైఫల్యం కాదు – ప్రభుత్వ నిర్లక్షం మరియు రాజ్యాంగ హామీల ఉల్లంఘన అన్నారు. విముక్తి కార్యవర్గ సభ్యులు శ్రీమతి అనుషా మాట్లాడుతూ నేటికి రాష్ట్రంలో ప్రవేటు వడ్డీ వ్యాపరస్తులను నియంత్రించే చట్టం లేకపవడం వల్ల అక్రమ రవాణా బాధితులు మళ్లీ ఋణబంధానికి గురై రీ–ట్రాఫికింగ్‌కు గురవుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డెబిటార్స్ ప్రొటెక్షన్ చట్టం 1934 రద్దు అయ్యిన తరువాత 2017 లో మనీ లెండర్స్ బిల్ తెచ్చిన అది చట్టరూపం కాలేదని ఫలితంగా ప్రవేట్ వడ్డీ వ్యాపారస్థులు కాల్ మని పేరుతో నిరుపేద మహిళలను స్వేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు.

**విముక్తి ఏక గ్రీవ తీర్మానం ద్వారా చేసిన డిమాండ్స్** రాష్ట్రంలో కమ్యూనిటి ఆధారిత పునరావాసం పాలసిని రూపొందించి అమలు చేయాలి. 2003లో రాష్ట్ర పభుత్వం విడుదల చేసిన యాంటి ట్రాఫికింగ్ పాలసీ పునరుద్దరించి, పూర్తిస్థాయిలో అమలు చేయాలి, బాధితులు అందరికి నూరు శాతం నష్ట పరిహారం నిర్ధారించి, ఆలస్యం లేకుండా చెల్లించాలి. ప్రతి జిల్లాలో శక్తివంతమైన శిక్షణ పొందిన అధికారులతో యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయాలి, అవి పనిచేసేలా చూడాలి, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థులను నియంత్రించే చట్టం తక్షణం అమలులోకి తేవాలి, నిర్దిష్టమైన సమగ్ర పునరావాసంతోపాటు మానసిక ఆరోగ్యం, ఉపాధి కల్పించేలా క్రొత్త పాలసి తీసుకొని రావాలి. ఈ సమవేశం లో 40 మంది విముక్తి సబ్యులు తో పాటు హెల్ప్ సంస్థ ప్రాజెక్ట మేనేజర్ ఎస్. పవన్ కుమార్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి. భాస్కర్, ప్రాజెక్ట్ కౌన్సిలర్ శ్రీమతి మెహరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితునికి మంత్రి సుభాష్ రూ. 10 వేలు ఆర్థిక సాయం



**రామచంద్రపురం, డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఒక వ్యక్తికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. వివరాల్లో కెలితే రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామం గ్రామపంచాయతి బియ్యం పేటకి చెందిన వాసంశెట్టి శంకర్రావు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన అనారోగ్య పరిస్థితిని స్థానిక కూటమి పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్ అతని ఇంటికి వెళ్లి పరామర్శించి వైద్య సహాయం నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించి, ధైర్యం చెప్పారు. మందులు సక్రమంగా తీసుకుంటూ మనోధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో జీవించాలని సూచించారు. మంత్రి సుభాష్ ఔదార్యానికి శంకర్రావు కుటుంబ సభ్యులు , స్థానిక కూటమి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## నగర పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు వెన్నుముక లాంటి వారు

**విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగర పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు వెన్నుముక లాంటి వారని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు ప్రధాన కారణమైన పారిశుధ్య కార్మికులను స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో, సూపర్ స్వచ్ఛ లీగ్ అవార్డ్ వచ్చిన శుభ సందర్భంలో అందుకు ముఖ్య కారకులైన పారిశుధ్య కార్మికులకు వస్త్రాలను బహుకరించారని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో గల పారిశుధ్య కార్మికులందరికీ వస్త్రాలను అందేటట్టు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వం

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):** దివ్యాంగులను అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వికలాంగుల పోరాట సమితి విహెచ్పీఎస్ మరియు ది అక్షర వికలాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా దివ్యంగుల మధ్యన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరకంగా,మానసికంగా, కొన్ని పరిమితులు ఎదుర్కొంటున్న దివ్యంగుల ప్రతిభ, పట్టుదల, నిబద్ధత మాత్రం అసాధారణంగా ఉంటుందన్నారు. విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ ఎదుగుదలను దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు ఏడు వరాలు ప్రకటించారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం, స్థానిక సంస్థల్లో, కార్పొరేషన్స్– పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజెస్లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధి నామినేట్, ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల తరహాలోనే దివ్యాంగులకు వర్తింపు, శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు,కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అన్ని విధాలా అండగా నిలిచిందన్నారు. దివ్యాంగులకు మొదటిసారి రూ.30 పింఛను ఇచ్చింది అన్న ఎన్టీఆర్ అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగ పింఛన్ ను రూ.6,000 చేశారన్నారు. ఈ కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు జంపాల సీతారామయ్య, కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## హైపర్ కమిటీని వీలైనంత త్వరలో నియామకం చేస్తాం...

**రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జర్నలిస్టులపై దాడుల నివారణకు వీలుగా రాష్ట్రస్థాయిలో హైపర్ కమిటీని వీలైనంత త్వరలో నియామకం చేస్తామని రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చారు. సచివాలయంలో డిసెంబర్ 9వ తేదీ హెూం మంత్రిని కలిసిన ఫెడరేషన్ ప్రతినిధి వర్గం జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు రాష్ట్రస్థాయిలో హైపర్ కమిటీ, జిల్లా స్థాయిలో దాడుల నివారణ కమిటీలను నియమించాలని అందుకు వీలుగా ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని వాటిని తక్షణమే అమలు చేయాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ వెంటనే కమిటీ నియామకంపై తగిన చర్యలు తీసుకోవాలని ఓ ఎస్ డి అనిల్ కుమార్ కి ఆదేశం ఇచ్చారు. మంత్రిని కలిసిన ఫెడరేషన్ ప్రతినిధి వర్గంలో ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు తో పాటుగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలిమి శ్రీ,, ఎంబీనాథన్, ఆంధ్రప్రదేశ్ ప్రెస్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు ఆనంద్, చిన్న పత్రికల సంఘం నాయకులు హుస్సేన్ ఖాన్ లు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ

**ప్రభుత్వ మరియు గురుకుల పాఠశాల విద్యార్థులకు యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ**





**చేజర్ల డిసెంబర్ 09 (వార్తాప్రభ)** యుటిఎఫ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సబ్జెక్ట నిపుణులచే తయారు చేయించిన ఎస్.ఎస్.సి మోడల్ టెస్ట్ పేపర్స్ ను మంగళవారం చేజర్ల మండలంలో పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ మరియు ఆదూరుపల్లి గురుకుల పాఠశాల విద్యార్థినులందరికీ ఉచితముగా యు.టి.ఎఫ్ చేజర్ల మండల శాఖ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. దాదాపు 24 వేల రూపాయల విలువగల ఈ మోడల్ టెస్ట్ పేపర్స్ అందించుటకు గణపతి రెడ్డి ఒక గుప్త దాత యూటీఎఫ్ చేజర్ల మండల శాఖ సంయుక్తంగా ఖర్చు భరించడం జరిగింది. ఆర్థిక సహాయం చేసిన దాతలకు యు టి ఎఫ్ నాయకులు ధన్యవాదములు తెలియజేశారు. చేజర్ల మండల యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఈ టెస్ట్ పేపర్స్ ను బాగా ప్రిపేర్ అయినట్లయితే 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కుల తో ఉత్తీర్ణులు అయ్యేదానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమణయ్య అధ్యక్షులు వెంకట కృష్ణారెడ్డి జిల్లా కౌన్సిలర్ రవిబాబు సుబ్రమణ్యం బుజ్జయ్య సునీల్ మస్తాన్ బాషా మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక అంశాల పై అవగాహన పెంచుకోవాలి

**- కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ**
**- సహకార రంగం సదస్సు**



**మచిలీపట్నం డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత దేశం ప్రపంచంలో నాల్గవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా ఎదుగుతున్న తరుణంలో విద్యార్థులు, యువత ఆర్థిక సంస్థల గురించి పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవడం అవసరమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఉద్బోధించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం పురస్కరించుకుని మనకవరం విశ్వవిద్యాలయ కామర్స్, మేనేజ్మెంట్ విభాగం, ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యములో అల్లూరి సీతారామరాజు ఆడిటోరియం లో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నో దేశాల ఆర్థిక వ్యవస్థ లు మన కళ్ళ ముందే కుప్పకూలిపోతున్నా, మన దేశం బలంగా నిలబడుతున్న దశలో యువత సహకార రంగం లో భాగస్వామ్యం కావలసిన అవసరం ఉందన్నారు. ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అధ్యక్షులు జే వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ 111 సంవత్సరాల చరిత్ర కలిగి 58 శాఖలతో బ్యాంక్ సేవలందిస్తోందన్నారు. ఎనిమిది వేల ఒక వంద కోట్ల టర్నోవర్ తో లక్షా పదిహేనువేల మంది సభ్యులతో బ్యాంకు ముందుకెళుతోందన్నారు. కామర్స్, మేనేజ్మెంట్ విభాగం అధిపతి డా ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన సదస్సుల్లో ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణారావు, డైరెక్టర్ ఆచార్య అంజయ్యా, కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు ప్రసంగించారు. బ్యాంక్ డైరెక్టర్ కోటేశ్వర రావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం పురస్కరించుకుని లోగో ఆవిష్కరించారు.

## విద్యార్థులే దేశ భవిష్యత్తు నిజాయితీ, క్రమశిక్షణ మీ చిరునామా కావాలి: ముప్పిడి నాగేశ్వరరెడ్డి




**రెడ్డిగూడెం డిసెంబర్ 9(వార్తాప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం మండలం నాగులూరు గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ సమాఖ్య ప్రత్యేకంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజానాయకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ,విద్యార్థుల అకడమిక్ అభివృద్ధి కోసం రూపొందించిన ఈ మెటీరియల్ ఉపయోగించుకుని, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. ఈ పుస్తకం కేవలం మీ లక్ష్యాలకు, మీ కలలకు దారితీసే మార్గదర్శి" అని నాగేశ్వరరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని అవినీతి వివిధ రూపాలపై అవగాహన కల్పించారు. కేవలం డబ్బు తీసుకోవడం కాదు అన్యాయం చేయడంపనుల్లో జాప్యం చేయడం అబద్ధం చెప్పడంబాధ్యత లేకుండా వ్యవహరించడంఅతి ఆశపడడంఈ చర్యలన్నీ కూడా అవినీతిగా పరిగణించాలన్నారు. "సమాజం మారాలంటే ముందుగా మనలో మార్పు రావాలి అన్నారు. అవినీతి లేని భవిష్యత్తు కోసం నైతిక విలువలు, నిజాయితీ, క్రమశిక్షణ వంటి లక్షణాలను విద్యార్థులు ఇప్పటినుండే అలవరుచుకోవాలి" అని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి నైతికతతో జీవించాలి బాధ్యతాయుతంగా వ్యవహరించాలిఅన్యాయాన్ని ధైర్యంగా ఎదిరించాలి అన్నారు. గురువులను, పెద్దలను గౌరవించాలిఅని చెప్పి, "ఈ విలువలే మీ చదువుకు దిశానిర్దేశం చేస్తాయి అని అన్నారు. భవిష్యత్తులో మీరు ఏ రంగంలో ఉన్నా సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, యుటిఎఫ్అధ్యక్షులు ప్రకాష్ , పిఎసిఎస్ అధ్యక్షులు సుబ్బారెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అందుకొని ముందుకు సాగాలనే అభిలాషతో పలువురు మాట్లాడారు.

## ఈగ శ్వేత రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.



**దమ్మాయిగూడ, డిసెంబర్ 9:(వార్తా ప్రభ)** తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా దమ్మాయిగూడ ఆర్ జీకే కాలనీ ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు ముదిరాజ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డప్పు రమేష్, ఆర్జికే కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఈగ రాజు, రాజ్ కుమార్, రంగయ్య, ఇబ్రహీం, మహేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మండల స్థాయి క్రీడా పోటీలు





**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 9 (వార్తాప్రభ)**మండల స్థాయి క్రికెట్ పోటీలను మండల విద్యాశాఖ అధికారి రామ్ బాల సింగ్ రిబ్బన్ కత్తిరించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాపులపాడు నందు అధికారికంగా ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ బౌలింగ్ చేయగా, మండల విద్యాశాఖ అధికారి రామ్ బాల సింగ్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడా పోటీలు అనంతరం మండల స్థాయి క్రికెట్ జట్టు ఎంపిక నిర్వహించబడింది. ఈ జట్టుకు కెప్టెన్‌గా మండల విద్యాశాఖ అధికారి రాంబాల సింగ్ వ్యవహరిస్తున్నారు. **మండల క్రికెట్ జట్టుకు ఎంపికైన ఆటగాళ్లు:**రేపల్లి జగదీష్, బి. నాగరాజు, పి. వెంకటేశ్వరరావు, కే. వెంకటరత్నం, జి. జయరాజు, కే. శ్రీనివాసరావు, పి. రాజేష్, జి. యేసు బాబు, ఐ. గోవర్ధన్ రావు, పి. భరత్, డి. సతీష్, రవికుమార్, కె.వి. రామారావు, బలరామకృష్ణ.జట్టుకు కోచ్‌గా జి. నాగ సుబ్బారావు, మేనేజర్‌గా పి. రామచంద్రుడు, అసిస్టెంట్ కోచ్‌గా డి. శ్రీహరి రావు, అసిస్టెంట్ మేనేజర్‌గా జే. కిరణ్ కుమార్, సహాయకులుగా డి. కుమార్ రాజా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేలేరు పీఈటీ శ్రీమతి రాజేశ్వరి గారు, సీనియర్ పీడీ శ్రీ రాఘవేంద్ర రావు గారు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు

## డిసెంబర్ 26 న డాక్ అదాలత్ - పోస్టల్ సూపర్డెంట్

**మచిలీపట్నం డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పోస్టల్ రీజినల్ కార్యాలయం విజయవాడ వారి ఉత్తర్వులు ప్రకారం మచిలీపట్నం సూపర్డెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డిసెంబర్ 26 తేదీన డాక్ అదాలత్ నిర్వహిస్తున్నామని ఓ ప్రకటనలో తెలియజేశారు. తపాలా సేవలు పొందుటలో ఏమైనా ఫిర్యాదు ఉన్నాయెడల 26 డిసెంబర్ మధ్యాహ్నం 12 గంటలకు సంప్రదించవలసిందిగా కోరారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సూపర్నెంట్ ప్రజలకు తెలిపారు.

# ఈ నెల 12న గన్నవరంలో 4వ బాలోత్సవం (పిల్లల పండుగ)

**గన్నవరం ,డిసెంబర్ 9 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** ఈ నెల 12న బాలోత్సవం పిల్లల పండుగ కార్యక్రమం జయప్రదం కావడానికి అందరూ సహకరించాలని ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు, విజేఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు, బాలోత్సవం కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గొన్నే వెంకట్రావు కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన మీడియా మిత్రుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ శుక్రవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గన్నవరం 4వ బాలోత్సవం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ, మున్సిపల్, ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరెస్పాండెంట్లు, సాంస్కృతిక రంగ నిష్ణాతులు విశేష అతిథులుగా హాజరవుతారని అన్నారు. ఈ బాలోత్సవం కార్యక్రమంద్వారా మన కంటి వెలుగు, మన కలల మెరుపు అయిన మన పిల్లలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, ఇంటా బయట వెల్లి విరిసేది ఆహ్లాదమే అనే భావనను పిల్లలకు చేరువ చేయాలి అనే దృఢ సంకల్పంతో నిర్వహిస్తున్న బాలోత్సవం లో అందరూ బాగస్వామ్యం కావాలి అని అన్నారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు సాంకేతికత ద్వారా అనేక విషయాలు నేర్చుకుంటున్నప్పటికీ, ఆటపాటలు, శారీరక శ్రమ, మానవ సంబంధాలు, కుటుంబ బంధాలు, పరస్పర సహకార భావన తగ్గుతున్న నేటి సమాజంలో ఆ పరిస్థితిని



కళారూపాల ద్వారా పిల్లలకు వివరించి, ఆ సంబంధం కొనసాగింపు, సహకారం అదించాలి అనే భావన పిల్లలలో చిగురింప చేసే చిరు ప్రయత్నమే ఈ బాలోత్సవం అని అన్నారు. ఇళ్లలో పిల్లలకు సరైన మార్గదర్శనం లేకపోవడం, వారి ప్రతిభను ప్రదర్శించే వేదికలు తక్కువగా ఉండటం వంటి ఇబ్బందుల నుండి దూరం చేయడం కోసమే ఈ బాలోత్సవం అని. పిల్లలు ఒత్తిడితో కాక, ఇష్టంతో చదివే వాతావరణం కావాలని వారి అభిరుచులు, జ్ఞాన తృష్ణ ప్రోత్సహించబడాలని తద్వారా సమాజానికి మంచిని తిరిగి ఇవ్వాలన్న సామాజిక చైతన్యం కలిగించడం కోసం కుల, మత తారతమ్యాలు లేకుండా అంతా ఒక్కటే అనే విశాల భావన పిల్లల్లో పెరగాలి అనే లక్ష్యాల కోసమే ఈ బాలోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. బాలోత్సవ కమిటీప్రధాన కార్యదర్శి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కర్రా వరప్రసాద్ మాట్లాడుతూ అకాడమిక్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రాథమిక స్థాయి నుండి హైస్కూల్ స్థాయి వరకు అన్ని తరగతుల విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొనవచ్చు అని పాల్గొనదలచినవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే 15 వందల మంది పైగా పేర్లు నమోదు చేసుకున్నారని పేర్లు నమోదు కు ఈ నెల 10వరకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం నకుగౌరవాధ్యక్షులుగా పద్మజా లేబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ తన్నా పూర్ణ చంద్రరావు, అధ్యక్షులుగా మాజీ శాసనమండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు, గ్రామ ప్రముఖులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల నాయకులు కమిటీలో ఉన్నారని. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు పాల్గొంటారని అన్నారు. పిల్లలలోదాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని మీడియా ద్వారా ప్రచారం చేసి, మరింత మంది పిల్లలు పాల్గొనేలా, ప్రజలు అండదండలు అందించేలా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కే పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

## విజయ డైరీలో మాజీ ఎమ్మెల్యే వంశీ హవా

**● కృష్ణా మిల్క్ యూనియన్ లో వైసీపీ పాలన నడుస్తోంది ● రేమల్లి గ్రామానికి చెందిన టిడిపి పార్టీ వ్యక్తి చంద్రకాంత్ బదిలీ ఆపాలి ● యువతకు భరోసాగా నిలబడిన వ్యక్తి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ● అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళుతున్న వ్యక్తి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ● మూల్పూరి సాయి కళ్యాణి, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**




**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 9 (వార్తాప్రభ)**విజయ డైరీలో ఇంకా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ హవా నడుస్తుందని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కళ్యాణి ఆరోపించారు. కృష్ణా జిల్లా, బాపులపాడు మండల కేంద్రమైన హనుమాన్ జంక్షన్ లోని సాయి కల్యాణీ నివాసంలో మంగళవారం నాడు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సాయి కళ్యాణి మాట్లాడుతూ, కృష్ణా మిల్క్ యూనియన్ లో ఇంకా వైసీపీ పాలన నడుస్తోందని, అందులో భాగంగానే బాపులపాడు మండలం, రేమల్లి గ్రామానికి చెందిన టిడిపి పార్టీ వ్యక్తి చంద్రకాంత్ బదిలీ చేసారని సాయి కళ్యాణి ఆరోపించారు. గత వైసీపీ హయాంలో విజయ డైరీ పార్లర్ లు మొత్తం వైసిపి వాళ్ళకే ఇచ్చారని, ఇప్పటికి వంశీ చెప్పు చేతల్లోనే విజయ డైరీ ఉండడం అనేది సరైనిది కాదని, ఇప్పటికైనా టీడీపీ వ్యక్తి చంద్రకాంత్ బదిలిని నిలిపివేయాలని విజయ డైరీ చైర్మన్, పాలకవర్గాని సాయి కళ్యాణి కోరారు. యువతకు భరోసాగా నిలపడుతూ, గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్దే అజెండాగా పెట్టుకొని ముందుకు తీసుకెళ్తున్న నాయకులు, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గారిని తెలిపారు.

## ఎట్టకేలకు మల్లంపూడి హైస్కూల్ డ్రైనేజీకి మోక్షం...



**కృత్తివెన్ను డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బంటుమిల్లి మండలం మల్లంపూడి హైస్కూలు కి డ్రైనేజీ మార్గం లేక స్కూలు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చాలా అవస్థలు పడేవారు. వర్షం పడితే స్కూలు ఆవరణ అంతా మోకాళ్ళ లోతు నిండిపోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యేవారు.పాఠశాల పరిసర ప్రాంతం వాళ్ళు మురుగు నీరు వెళ్లే మార్గాన్ని ఆక్రమించి మట్టితో పూడ్చి వేయడం వల్ల, మురుగునీరు వెళ్లే మార్గం లేక విద్యార్థులు ఉపాధ్యాయులు చాలా అవస్థలు పడేవారు. ఇటీవల గ్రామ పెద్దలు డ్రైనేజీ తవ్వటకు ప్రయత్నించగా ఆ పరిసర ప్రాంత ఇంటి యజమానులు అడ్డుకొని అభ్యంతరం చెప్పడంతో స్కూలు హెచ్ఎం, పంచాయతీ అధికారులకు కంప్లైంట్ చేయడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు, మరియు పంచాయతీ అధికారులు రంగంలోకి దిగి డ్రైనేజీ ప్రాంతాన్ని గుర్తించి, డ్రైనేజీని తవ్వించడం తో స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బంటుమిల్లి తహసీల్దార్ కాగిత పూర్ణచంద్రరావు, ఆర్ఐ బత్తుల శివశంకర్, పెడన సిఐ నాగేంద్రప్రసాద్, బంటుమిల్లి ఎస్ఐ గణేష్ కుమార్, పెడన ఎస్ ఐ సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ జోత్స్న, వీఆర్వో రేవు అశ్విని కుమార్, చింతయ్య, పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.....

## నేడు విద్యుత్ అంతరాయం

**కృత్తివెన్ను, డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేడు కృతి వెన్ను సబ్ స్టేషన్ నుండి సరఫరా అయ్యే 11కెవి చెరుకుమిల్లీ ఫీడర్ మెయింటినెన్స్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును ఉదయం 8.30 గంటల నుండి 12.30 వరకు. దీని వలన సంఘముడి, కొమల్లపూడి కొమల్లపూడి పాటి గ్రామాలకు మరియు ఆక్వా వినియోగదారులకు అంతరాయం కలుగును. కావున వినియోగదారులు సహకరింలని జి గోవిందరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ మంగళవారం తెలిపారు.

## పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి...

### రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు జక్కంపూడి కిరణ్



**పెడన, డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు జక్కంపూడి కృష్ణ కిరణ్ మంగళవారం జిల్లాలో నియోజకవర్గం లోని పెడన కృత్తివెన్ను బంటుమిల్లి మండలాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. పెడన మండలం బల్లిపర్రు గురుకుల పాఠశాల కృత్తివెన్ను మండలం లక్ష్మీపురంలో రేషన్ షాప్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అనంతరం సంగమూడిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూశారు.అనంతరం విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించి పాఠశాలలో భోజనం బాగుంటుందా లేదా అని విద్యార్థులు రాసి ఇవ్వాలని కోరగా పలువురు విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తదితర అంశాలపై రాసి ఇచ్చారు

## మైలవరం గోల్డ్ షాపులలో జీఎస్టి అధికారుల ఆకస్మిక తనిఖీలు

**వ్యాపార సమయంలో గోల్డ్ షాపులకు తాళాలు**

**మైలవరం పట్టణంలోని నూజివీడు రోడ్ లో ఓ గోల్డ్ షాప్ లో తనిఖిలు చేపట్టిన అధికారులు**






**మైలవరం డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మైలవరం పట్టణంలోని పలు గోల్డ్ షాపులలో జిఎస్టి అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అయితే సాధారణ తనిఖీలలో భాగంగా వచ్చామని అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీలలో బంగారం లావాదేవీలు,టాక్స్ చెల్లింపులలో ఏవైనా అవకతవకలు చోటుచేసుకున్నాయన్న దానిపై తనిఖీ నిర్వహించారు.పట్టణంలోని నూజివీడు రోడ్ లో ఓ గోల్డ్ షాప్ లో తనిఖీలు చేపట్టిన అధికారులు సరైన వివరాలు మీడియా కు తెలియజేయకుండా దాటవేయడంపై పలు అనుమానాలకు వ్యక్తమవుతున్నాయి.జిఎస్టి అధికారులు తనిఖీలు చేపడుతున్నారని తెలిసి పట్టణంలో పలు గోల్డ్ షాపులకు తాళాలు వేసి యజమానులు వెల్లిపోయారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 09 (వార్తా ప్రభ ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ 79 వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మీ వేడుకలు ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పాల్గొనికే కట్ చేసి తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నే త్యాగం చేసిన గొప్ప నాయకురాలు సోనియా అని, భారత రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన శక్తిగా ఎదిగారని తెలిపారు. 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటంలో ఆమె కీలక పాత్ర పోషించారు.ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్‌కు మార్గనిర్దేశం చేస్తూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో అక్కల ప్రసాద్,రాగాల రాము,చెరుకు ఆనందరావు, పోతురాజు థామస్ పాల్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సతీమణి కొలుసు కమలా పార్థసారథి జన్మదిన వేడుకలు



**నూజివీడు:డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు ధర్మ పత్ని శ్రీ కొలుసు కమలాపార్థసారథి జన్మదిన వేడుకలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా భారీ కేక్ కోసి ఒకరినొకరు స్వీట్స్ పంచుకుని తమ అభిమాన నాయకురాలుకి జన్మదిన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.తెలుగుదేశం సీనియర్ నాయకులు కె, శ్రీనివాసు మాట్లాడు తూ ఎన్నికల సమయంలో కీలక పాత్ర పోషించి ఎంతో కష్టపడి మంత్రివర్యుల గెలుపుకు కారణమైన మేడమ్ గారి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గొప్ప మనసు, త్యాగశీలి,సహృదయం గల మేడమ్ గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిండు నూరేళ్ల జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సహకార మంత్రిత్వశాఖకు హిందీ సలహాదారుడుగా ఎస్.గైబువల్లి

### తెలుగు వారికి దక్కిన అరుదైన గౌరవం గెజిట్ విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం



**విజయవాడ : డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వంలో అమిత్‌షా నిర్వహించే కేంద్ర సహకార మంత్రిత్వ శాఖకు హిందీ సలహాదారుడిగా విజయవాడ సీతారామపురంలోని హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి నియమితులయ్యారు.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది.ఈ సందర్భం గా ఎస్.గైబువల్లి మాట్లాడుచూ తన 18 సంవత్సరాల వయస్సు నుంచి హిందీ భాషా ప్రచారంలో విశేష కృషి చేయడం, హిందీ భాషాభివృద్ధినకు సంబంధించి తెలుగు రాష్ట్రాల లో అనేక కార్యక్రమములు నిర్వహించడం, హిదీ భాషా సమస్యల మీద ఎప్పటికప్పుడు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ మంత్రులు మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కార దిశగా పనిచేశానని పేర్కొన్నారు. తనకు హిందీ భాషపై ఉన్న నిబద్ధతను, ప్రేమను గుర్తించి కేంద్ర సహకార మంత్రిత్వశాఖకు సలహాదారుడిగా నియమించినందుకు కేంద్ర హెూంశాఖా మంత్రి, సహకార మంత్రి అమిత్ షా, కేంద్ర ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖలో హిందీ భాషాభివృద్ధినకు మరింత బలంగా ఉత్సాహంగా పనిచేస్తానని,కేంద్ర సహకారమంత్రిత్వ శాఖ హిందీ సలహాకార సమితిలో అధ్యక్షుడిగా కేంద్ర హౌంశాఖా మంత్రి, సహకార మంత్రి అమిత్‌షా, సభ్యులుగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ సహాయ మంత్రులైన క్రిష్ణ పాల్ గుర్జర్, మురళీధర్ మోహల్ ముగ్గురు రాజ్యసభ సభ్యులు, ముగ్గురు లోక్‌సభ సభ్యులు, కేంద్ర సహకార మంత్రిత్వశాఖ, రాజ్‌భాషా విభాగం నామినేట్ చేసిన వారు ముగ్గురు, కేంద్ర సహగార మంత్రిత్వశాఖ సెక్రటరీ, అడిషనల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలు సభ్యులుగా వుంటారని తెలిపారు. ఈ సందర్భంగా హిందీ ప్రముఖులు, హిందీ భాషాభిమానులు ఎస్.గైబువల్లినకు శుభాకాంక్షలు తెలియజేశారు. గైబువల్లి నియామకం తెలుగు వారికి దక్కిన అరుదైన గౌరవమని అభివర్ణించారు.

## ఉంగుటూరు పోస్టాఫీసులో కోట్లాది రూపాయల దుర్వినియోగం: బాధితులు ధర్నా





**ఉంగుటూరు, డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉంగుటూరు మండల కేంద్రంలోని పోస్టాఫీసులో పేద ప్రజలు దాచిపెట్టిన సుమారు ఒక కోటి రూపాయలకు పైగా డబ్బు పోస్టాఫీసు సిబ్బంది దోచుకున్నారన్న ఆరోపణపై బాధితులు శుక్రవారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఉంగుటూరు పోస్టాఫీసు పోస్ట్మాస్టర్ దేవేందర్ రావు, పోస్ట్మాన్ శేఖర్ కలిసి వివిధ సేవింగ్స్ ఖాతాల్లో దాచి పెట్టు కున్న సుమారు కోటి రూపాయలను అక్రమంగా దోచుకున్నారని ఆరోపించారు. మేమంతా వివిధ సంస్థల్లో కార్మికులు గా,వ్యవసాయ కూలీలు గా, కౌలు రైతులు గా, పేద రైతులు గా జీవిస్తూ మా పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు చేసుకున్న సొమ్మును దోచుకున్న దొంగలను తక్షణమే అరెస్ట్ చేసి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంంతరం నిందితులను వెంటనే అరెస్ట్ చేసి మాకు న్యాయం చేయాలని గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బివి శివప్రసాద్ కు రిపోర్ట్ చేశారు. అవినీతి కి పాల్పడిన వారెవరైనా వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టి, బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బాధితుల కు అండగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి వి లక్ష్మణస్వామి, సీపీఎం మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, బాధితులు లక్ష్మి, భవాని, చంద్రమ్మ, కళ్యాణి, మద్రాపు రంగారావు, పనస గంగమ్మ, చందాక తదితర బాధితులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా నూతన డీఈవోగా యువి సుబ్బారావు.

**ప్రస్తుతమున్న డీఈవో పి వి జె రామారావు పల్నాడు జిల్లాకు బదిలీ.**



**మచిలీపట్నం డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా నూతన డిఈఓ గా యూవీ సుబ్బారావు ను రాష్ట్ర విద్యాశాఖ నియమించింది. రాష్ట్రంలో కొంతమంది డి ఈ ఓ ల బదిలీలల్లో భాగంగా సుబ్బారావు కృష్ణాజిల్లాకు నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేస్తున్న పీవీజే రామారావు పల్నాడు జిల్లాకు డిఈఓ గా బదిలీ అయ్యారు. 2026 మార్చి నెలలో 10వ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రంలో ఎక్కువ భాగం డీఈఓ ల బదిలీ జరిగింది. రాష్ట్ర విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకుని డీఈవోల బదిలీపర్వం నిర్వహించింది. పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని సదుద్దేశంతో, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సుబ్బారావు గతంలో ఈ జిల్లాలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారిగా బందరు డివిజన్ లో పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. సౌమ్యుడు, వివాదరహితునిగా సుబ్బారావుకి పేరు ఉంది. నూతన డిఈఓ సుబ్బారావు హయాంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలు 2026 లో విజయ దంకాతో, జిల్లాను సుబ్బారావు అగ్రభాగంలో నిలబెడతారని ఆశిద్దాం.

## ఉరుసు నిర్వహణకు మౌలిక వసతులు కల్పిస్తాం

**కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు**



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హజ్రత్ సయ్యద్ షాబుఖారి బాబా ఉరుసు మహెూత్సవాలు డిసెంబర్ 29,30,31 తేదీలలో జరగనున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం నాడు దర్గా ప్రాంగణాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. ఉరుసు నిర్వహణ కమిటీ సభ్యులు అల్తాఫ్ బాబా కావలసిన మౌలిక సదుపాయాలు గురించి చైర్మన్ కు వివరించారు. దర్గాకు వెళ్లే ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా ఉందని, దర్గా పరిసర ప్రాంతాలు అంతా పిచ్చి మొక్కలు, ముళ్ళ కంపలతో నిండిపోయింది తెలిపారు. డ్రైనేజ్ సరిగా లేక నీరు రోడ్డు పైకి వస్తుందని తెలిపారు. ఉర్సు సమయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్యం, మంచినీరు ఏర్పాటు చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన చైర్మన్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు రకు ఉరుసు మహెూత్సవం నిర్వహణకు మున్సిపాలిటీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులతో చర్చించి సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అడప వెంకయ్య నాయుడు, కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, కమిషనర్ వెంకటరత్నం, ఏఈ మౌస్మి గనియా, పులి దాసు, కొత్తపల్లి ప్రకాష్ దర్గా ముజావర్లు పాల్గొన్నారు

## సి ఎస్ ఐ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు.



**జగ్గయ్యపేట డిసెంబర్ 9 (వార్త ప్రభ)**మండలంలోని షేర్ మొహమ్మద్ పేట గ్రామంలో సోమవారం రాత్రి సెమీ క్రిష్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఎస్ ఐ చర్చి డి సి గంట ఆనందరావు ముఖ్య అతిథిగా విచ్చేసి క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగకు ముందు సన్నాహకంగా సెమీ క్రిస్టమస్ జరుపుకుంటారని, నజరేతుడైన యేసు దివి నుండి భూమికి మానవుల యొక్క పాప పరిహాదార్థం వచ్చారని, ఆయన యొక్క బోధనలు నేనే సత్యం, జీవం, మార్గం అని ఆయన బోధనలను అందరూ ఆచరించతగినవని అన్నారు. ఈ సందర్భంగా సెమీ క్రిస్టమస్ కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం 36 మంది పేద మహిళలకు స్థానిక సంఘ కాపరి పి విజయలక్ష్మి ఆర్థిక సహాయంతో చీరలు పంపిణీ చేశారు. అనంతరం ప్రేమ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులు పి కనకరాజు, పి ఇమ్మానుయేలు, డి వినోద్ బాబు, సంఘ పెద్దలు కె సుధాకర్, డొక్కా బాబు, కే ప్రభాకర్ రావు, కే బుచ్చిబాబు, ఎం అచ్చేశ్వరరావు, కే శోభారాణి, ఎం సురేష్, అనురాధ, కే చిట్టిబాబు, కే ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## పిడుగు హరి ప్రసాద్ కు జనసేన నాయకుల సత్కారం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):** జనసేన పార్టీ శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పిడుగు హరి ప్రసాద్ ను కొండపల్లి జనసేన నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు.మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేన మైలవరం ఇంచార్జి అక్కల గాంధీ ఆధ్వర్యంలో హరి ప్రసాద్ ను కలిసి దుశ్శలువతో సత్కరించారు. కొండపల్లి కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన యర్రంశెట్టి నాని ను అభినందించారు హరి ప్రసాద్.ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పని చేస్తూ కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, జి. కొండూరు మండల అధ్యక్షులు నరసింహారావు, రమేష్,ఎన్టీర్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటర్ సభ్యులు బుల్లా రాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార రైతు ఉత్పత్తిదారుల సంస్థల నికర ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం..

**● అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్. ● సంగమేశ్వరం ఫిషర్మెన్ సొసైటీకి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా రూ.2.54 లక్షలు సహాయం**



**అవనిగడ్డ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** మత్స్యకార రైతు ఉత్పత్తిదారుల సంస్థల నికర ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామానికి చెందిన మెరైన్ ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని బిక్షంకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ద్వారా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద యాజమాన్య ఖర్చుల కోసం రూ. 2.54 లక్షలు ఆర్థిక సహాయం చెక్కును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య ఉత్పత్తి ఖర్చులను తగ్గించి, దిగుబడిని పెంచి, మెరుగైన మార్కెట్ అనుసంధానాలు ఏర్పా టు చేయడం ద్వారా నికర ఆదాయం పెంచడానికి అత్యంత సమర్థవం తమైన అనుకూలమైన వ్యవస్థలుగా కేంద్ర ప్రభుత్వ మత్స్య శాఖ, మత్స్య పశుసంవర్ధక - పాడి పరిశ్రమల మంత్రిత్వ శాఖలు మత్స్య ఉత్పత్తిదారుల సంస్థలను గుర్తించినట్లు తెలిపారు. నూతన మత్స్య ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటు, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ద్వారా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. మత్స్యకార రైతు ఉత్పత్తిదారుల సంస్థలు తమ సభ్యులకు వివిధ రకాల సేవలు అందించటం, కార్యకలాపాలు నిర్వహించడం, చేపల పెంపకానికి అవసరమైన ఇన్ పుట్ సరఫరా, మెరుగైన ఉత్పత్తి సాంకేతికతను పరిచయం చేయటం సంస్థల బాధ్యత అన్నారు. ఉత్పత్తి పరిమాణాన్ని పెంచడంలో సహాయం చేయడం, సంబంధిత ప్రాసెసింగ్, విలువ ఆధారిత కార్యకలాపాలు నిర్వహించడం, ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ, సమర్థవంతమైన మార్కెటింగ్ మార్గాలు ఏర్పాటు చేయడం, కేంద్ర ప్రభుత్వం అందించే ఈక్విటీ గ్రాంటులు సక్రమంగా ఉపయోగించు కోవడం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. స్వంత మూలధ నాన్ని, ప్రభుత్వ ఈక్విటీ గ్రాంటును ఉపయోగించి వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ పథకానికి కోడూరు మండలం వేణుగోపాలపురం శ్రీరామ ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ, కమ్మనమోల మెరైన్ ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీలు కూడా ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సంగమేశ్వరం గ్రామ ప్రముఖులు కొక్కిలిగడ్డ నాగరాజు, మత్స్య శాఖ ఏడీ ప్రతిభ, ఎఫ్.డీ.ఓ వానపల్లి సత్యనారాయణ, మెరైన్ ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు నాయుడు సాంబశివరావు, మత్స్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 20 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గుడివాడలో శూన్యం నుండి అభివృద్ధి పనులు

**● నిన్న రూ.2.50 కోట్లతో బైపాస్ రోడ్డు.. నేడు రూ.99 లక్షలతో కార్ల స్టాండ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము..**



**గుడివాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** గత 20 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గుడివాడలో శూన్యం నుండి కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఒకటైన గౌరీశంకరపురం లోని కార్ల స్టాండ్ రోడ్డు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా సి ఆర్ డి ఏ నిధులు రూ. 99.09 లక్షలతో చేపట్టనున్న బీటి రోడ్డు, నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్ల స్టాండ్ వద్ద నుండి చిన్న శివాలయం వరకు పరిసరాలు పరిశీలించిన ఎమ్మెల్యే రాము.. ఆక్రమణల కారణంగా డ్రైనేజీ పూడిక పోవడాన్నీ గుర్తించారు. పూర్తి నాణ్యతతో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎం ఈ ప్రసాద్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,మార్కెట్ యార్డ్ చైర్మన్ చాత్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, పంద్రాజు సాంబయ్య, రెడ్డి షణ్ముఖ, మజ్జాడ నాగరాజు, గోకవరపు సునీల్, సిరిపురపు తులసీరాణి, బలసాని భవాని శంకర్, యక్కలి మణిదీప్, మాదాల సునీత, రఘు, ఇమ్మానుయేలు, రాజా, వెంకటేష్, అనిల్ బాబు, ఏసుపాదం, మున్సిపల్ డీఈలు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పురుషుని విజయం వెనక ఒక స్త్రీ ఉంటుందనేది నగ్నసత్యం

## -జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోళ్ళ వెంకట గురునాధరావు



**విస్సన్నపేట,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భారతదేశానికి ప్రధానిగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని భారత జాతికి అందించేందుకు విప్లవాత్మకంగా అడుగులు వేయటం అందరికీ తెలిసిందేనని ఉమ్మడి కృష్ణాజిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోళ్ళ వెంకట గురునాధరావు సోనియా గాంధీ జన్మదిన కార్యక్రమంలో భాగంగా అన్నారు. ప్రతి పురుషుని విజయానికి వెనుక ఆయన అర్ధాంగి ఉంటుంది అనే నానుడే సోనియాగాంధీ విషయంలో నిజమైందన్నారు. ఆమె జన్మదిన ఉత్సవ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడ్డల రాంబాబు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అందరికీ అందించారు. భారతదేశ ఆరవ ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ ఆధునికరణ ఉద్ధరీకరణలపై దృష్టి సారించి కంప్యూటర్ కమ్యూనికేషన్లు వంటి రంగాలలో అనేక ముఖ్యమైన సంస్కరణలు ప్రవేశ పెట్టడం జరిగిందని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా సాంకేతికత పై విప్లవాన్ని సూచించిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పగుట్ల శాంత భూషణం, మాజీ ఎంపిటిసి పెండెం నాగేశ్వరరావు, గుడ్డల శ్రీనివాసరావు, సిహెచ్ వెంకట ముత్యం,టి శ్రీనివాసరావు, గోళ్ళ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# షాదీ ఖానా నిర్మాణాన్ని అడ్డుకొనే దమ్ము, ధైర్యం ఎవ్వరికి లేదు.. ఎమ్మెల్యే రాము

**● ఎమ్మెల్యే చొరవతో జంగిల్ క్లియరెన్స్ చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ముస్లిం సోదరులు..**





**గుడివాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** ముస్లిం సోదరులకు భావోద్వేగంతో కూడుకున్న షాదీ ఖానా భవనాన్ని నిర్మించి అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బైపాస్ రోడ్డులోని షాదీ ఖానాను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం మధ్యాహ్నం మైనార్టీ పెద్దలతో కలిసి పరిశీలించారు. మొక్కలతో నిండిన షాదీ ఖానా ప్రాంగణాన్ని చూసిన ఎమ్మెల్యే రాము స్వయంగా జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టారు. ఎమ్మెల్యే చొరవను చూసిన మైనార్టీ నాయకులు తామంతా ఐక్యంగా పనిచేస్తూ రెండు రోజుల్లో ప్రాంగణాన్ని శుభ్రం చేస్తామని హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ నిర్లక్ష్యానికి తావు లేకుండా జంగిల్ క్లియరెన్స్ పనులు చేయాలని నాయకులకు ఎమ్మెల్యే రాము సూచిం చారు. ముందుగా షాదీ ఖానా భవనం అసంపూర్తిగా నిలిచిపోవడానికి గల కారణాలను జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. మైనార్టీ పెద్దలతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము.. అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో షాదీ ఖానా నిర్మాణ పనులకు ప్లాన్ మరియు అంచనాల రూపొందించాల్సిందిగా అధికారులకు సూచించారు. కొత్తగా నిధులు మంజూరు చేయించి, 7వేల చదరపు అడుగుల్లో, అందరికీ సౌకర్యవంతంగా ఉండేలా నూతన భవనం నిర్మించేలా చర్యలు తీసుకుంటామని మైనార్టీ నేతలకు ఎమ్మెల్యే రాము హామీ ఇవ్వడంతో.. హర్షం వ్యక్తం చేసిన నాయకులు ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ అబ్దుల్ రబ్బాని, ూజాూవషఅఎ ఏ ఈ రాజేష్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాత్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఎం.ఈ. ప్రసాద్, మైనార్టీ నాయకులు షేక్ ఇబ్రహీం, షేక్ జానీ, సయ్యద్ జబిన్, రషీద్ బేగ్, ఇస్సాక్, రబ్బాని, మౌలాలి, రఫీ, ఇర్ఫాన్, ముజాహిద్, సర్కార్, అబ్దుల్ సత్తార్, మహమ్మద్ బేగ్, అబ్దుల్ ఆలీం, నూర్, మోబిన్, మోహిన్, రబ్బాని, చానా, సుభాని, అలీ, మల్లికా బేగం, ఆస్మా, నోరా, అజి మున్నీసా, లతిపున్నిసా, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పంద్రాజు సాంబయ్య, గోకవరపు సునీల్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మా అధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం.

**● పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి.**

**● ఎముకలు బలంగా ఉండే విధంగా జాగ్రత్తలు వహించాలి. ● లీ పార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి..**






**నాథయ్యపాలెం/విశాఖపట్నం,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** ప్రతి వ్యక్తి రోజు ఆహారం పట్ల శ్రద్ధ వహించాలని,పోషకాలు కలిగి ఆహారం తీసుకునేందుకు దృష్టి పెట్టాలని,ఎముకల గట్టి పడేందుకు డాక్టర్ల సూచనల తీసుకోవాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మా లిమిటెడ్ సహకారంతో ఎస్,ఎస్,ఎస్,ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరంలో, ఆంత్రోపోమెట్రిక్ కొలతలు, చేతి పట్టు బలం, శరీర కూర్పు, ఎముకల ఖనిజ సాంద్రత, డాక్టర్ కన్సల్టేషన్ మరియు పోషకాహార నిపుణుల కన్సల్టేషన్ వంటివి నిర్వహించారు. డాక్టర్లు మరియు పోషకాహార నిపుణులు నివేదికలను పరిశీలించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి వైద్య సలహాలు మరియు పోషకాహార మార్గదర్శకాలను అందించారు. ఈ కార్యక్రమంలో లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలా రాణి మాట్లాడుతూ ప్రస్తుతం అందరు నాణ్యమైన,ఆరోగ్యవంతమైన జీవన సరళిని అలవర్చుకునేందుకు శ్రద్ధ చూపాలని కొరారు. ఈ కార్యక్రంలో క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని, జయలక్ష్మి , డాక్టర్ రాధిక కిరణ్ , పోషకాహార నిపుణురాలు మాధురి, జి.ఎన్.ఎం భాగ్యలత మరియు లీ ఫార్మా బృందం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధుల ఆస్తులకే రక్షణ లేకపోవడం శోచనీయం !

**● అధికారులు ఏవరి ఆదేశాల మేరకు చేశారో త్వరలోనే బయటపెడతాం.. కౌన్సిలర్లు లతీఫ్ఉన్నీసా, షేక్ ఇబ్రహీం..**



**గుడివాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** ఓరిజనల్ డాక్యుమెంట్స్ ఉన్న మా స్థలానికి నకిలీ సర్వే నెంబర్లతో, స్థలం ఇంటిపన్నును సైతం మార్చి వేరే పేర్ల మీదకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం దారుణమని మాజీ కౌన్సిలర్లు లతీఫ్ ఉన్నీసా, షేక్ ఇబ్రహీం లు మండిపడ్డారు. మంగళవారం ఉదయం స్థానిక నైజాంపేట లోని మాజీ కౌన్సిలర్లు లతీఫ్ఉన్నీసా, షేక్ ఇబ్రహీంల స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ షాదీఖాన ఏదురుగా ఉన్న తమ సొంత అస్తులను అద్దెకు ఉన్న వ్యక్తి దొంగ సర్వే నెంబర్లును వేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. అంతే కాకుండ తమ స్థలానికి ఇంటి పన్నును కూడ మార్చుకోవడం జరిగిందన్నారు. ఈ విషయం తమకు కొంత కాలం తరువాత తెలిసిందన్నారు. వెంటనే ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు తమ సమస్యను తెలపడంతో స్పందించిన అయన మున్సిపాలిటిలో పన్నును తమ పేరకు మార్చడం జరిగిందని, దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తిపై కేసు నమోదు చేయిండం జరిగిందన్నారు. సదరు దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తి కోర్టును అశ్రయించడంతో తమ అస్తి ఇంకా తమకు స్వాధీనం కాలేదన్నారు. ప్రజాప్రతినిధులమైన మా ఆస్తులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు అస్తులకు రక్షణ ఏలా ఉంటుందనీ వాపోయారు. అధికారులు ఏవరి అదేశాల మేరకు ఇలా చేశారో త్వరలోనే బయట పెడతామన్నారు.

# విస్సన్నపేట ఎంపీపీ ఎన్నికకు యుద్ధ ప్రాతిపదికన పనులు

**● బిజీబిజీగా మండల అధికారులు**



**విస్సన్నపేట,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 11వ తేదీన ఉదయం 11 గంటలకు జరగబోయే నూతన మండల అధ్యక్ష ఎన్నికకు సంబంధించి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్న పనులు పర్యవేక్షిస్తున్నారు. సీసీ కెమెరాలు, మినరల్ వాటర్ బాటిల్స్, మీడియాకు ఎంట్రీ పాస్ లు అందుబాటులోకి వచ్చాయని సంపూర్ణ మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకువస్తూ సంపూర్ణ కట్టుదిట్టమైన ఏర్పాట్లను 10, 11, 12 తేదీలలో 144 సెక్షన్ అమలులో కార్యక్రమం నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్టు తెలుస్తోంది.

# హ్యుం డాయ్ షోరూంను ప్రారంభించిన మంత్రి సుభాష్






**అమలాపురం,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** అమలాపురంలో హ్యుందాయ్ షోరూమ్ ను రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోనసీమలో అతిపెద్ద మెగా షోరూం హ్యుందాయ్ అని, ఇది దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. గతంలో ఏకారు కొనాలన్నా రాజమండ్రి,కాకినాడ వెళ్ళవలసి వచ్చేదని ఇప్పుడు అటువంటి అవసరం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షో రూమ్ అధినేత కంభం పాటి రాంమోహన్, కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు, మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, చిక్కాల గణేష్,నల్లా పవన్ కుమార్,నల్లా శ్రీధర్,జగ్గప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కోటి సంతకాల సేకరణ

**● జిల్లా పార్టీ కార్యాలయానికి సంతకాల సేకరణ ప్రతులను అందజేయనున్న మాజీ మంత్రి కొడాలి నాని..**



**గుడివాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గం లో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం నేటితో ముగింపు దశకు చేరుకుందని వైఎస్ఆర్సిపి నాయకులు పేర్కొన్నారు. గుడివాడ రాజేంద్రనగర్ లోని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడారు. ఈనెల 10వ తేదీన లింగవరం రోడ్డులోని కే కన్వెన్షన్ లో జరగనున్న కోటి సంతకాల సేకరణ ప్రతులను జిల్లా పార్టీకి అందజేసే కార్యక్రమంలో మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు రావు (నాని) పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ అధ్యక్షులు గొర్ల శీను, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్, నందివాడ మండలం ఎంపిపి పెయ్యల ఆదాము, జడ్పిటిసి గోళ్ళ రామకృష్ణ, కందుల నాగరాజు, చింతాడి నాగూర్, గంటా శీను తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్నార్ కాలేజీ వజ్రోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ




**గుడివాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో వజ్రోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ మరియు రిజిస్ట్రేషన్ లింకు ప్రారంభించడం జరిగింది. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా అక్కినేని నాగేశ్వరరావు ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభోత్సవం జరుగుతుందని, 75సంవత్సరాల వజ్రోత్సవ స్థూపమును మాజీ ఉపరాష్ట్రపతి పద్మవిభూషణ్ వెంకయ్యనాయుడు చేతులమీదుగా జరుగుతుందని, నూతన భవన ప్రారంభోత్సవం అక్కినేని నాగార్జున చేతులమీదుగా జరుగుతుందని కళాశాల వజ్రోత్సవ కమిటీ చైర్మన్ కొల్లి శ్రీనివాసరావు విలేకరుల సమావేశములో పేర్కొన్నారు. నూతన విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోర్సులు జనవరి 2026 నుండి ప్రారంభించడం జరుగుతుందని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు తెలియజేసారు. స్వర్గీయ డాక్టర్ సూరపనేని బలరామకృష్ణ సంస్మరణార్థం 16, 17 తేదీలలో రక్తదాన శిబిరం మరియు ధాత్రి సంస్థ వారిచే మూలకణ సేకరణ రిజిస్ట్రేషన్ నిర్వహించబడునని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్ మరియు ఇతర పాలక వర్గ సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్.పద్మజ, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# నందిగామకు అభివృద్ధి పరవళ్లు

**● రహదారుల నిర్మాణానికి రూ. 8.70 కోట్ల నిధుల మంజూరు**

**● పంచాయతీరాజ్ శాఖ నుంచి జీఓ విడుదల**



**నందిగామ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** మూడు మండలాల్లో కీలక రహదారుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి అభివృద్ధియే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కాకాని నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సౌమ్య ఆ మేరకు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ నుంచి నందిగామ నియోజకవర్గంలో రహదారి నిర్మాణానికి రూ. 8 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధుల మంజూరుకు సంబంధించిన జీవో విడుదల కావడంతో నియోజకవర్గ అభివృద్ధికి మరొక పెద్ద అడుగు పడిందని ఆమె అన్నారు. ఈ నిధుల మంజూరు ద్వారా మూడు మండలాల్లో ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, ప్రజలకు రవాణా సౌకర్యాలు, వ్యవసాయ, వ్యాపార వాణిజ్యానికి కూడా మరింత ఊతం లభించనున్నట్లు ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# రెండో రోజు కొనసాగిన కెరీర్ గైడెన్స్ క్లాసెస్..



**గుడివాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** బేతవోలు హైస్కూల్లో జరిగిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ శాఖ అధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ శిక్షణా తరగతులు వ్యక్తిత్వ వికాసము, నైపుణ్యము, విలువల మీద.. విద్యార్థిని విద్యార్థులలో ప్రతిభకు పట్టముగడుతూ ఫస్ట్ సెకండ్, టెన్త్, నైన్త్, ఎయిత్, క్లాసులకు నగదు, మెమోంటోలతో పాటు, ప్రశంసా పత్రములు ఇవ్వడం జరిగినది. కెరీర్ గైడెన్స్ డైరెక్టరు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ శాఖ అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి మాట్లాడుతూ అనేక విషయాలు పిల్లలకు భవిష్యత్తు గురించి తెలియజేపడం జరిగినది. తదనంతరం ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ జయలక్ష్మి, చైర్మన్ వేణుగోపాలరావు వైస్ ప్రెసిడెంట్ ఘంటసాల రామకృష్ణ, కోశాధికారి రాధాకృష్ణ, ఎంఈఓ రామచంద్రరావు, హై స్కూల్ హెచ్ఎం. బ్రహ్మయ్య, తిరుపాల గుప్తా లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యము, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

